# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 21-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:123 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఏపీ లిక్కర్ స్కాం

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. దాదాపు 7 గంటల విచారణ అనంతరం శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో విజయవాడలోని సిట్ కార్యాలయంలో మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

## రాజకీయాలు మా ఇంట్లోకి రావు...

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ 'ఇండియా టుడే' పాడ్‌కాస్ట్‌లో ఆసక్తికర అంశాలు పంచుకున్నారు., ఇంట్లో, ఆఫీస్‌లో తన తండ్రి చంద్రబాబును ఎలా పిలుస్తారనే విషయంపై స్పందించారు. "కింద ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా బాస్. పై ఫ్లోర్‌లో ఉంటే ఆయన నా నాన్న. రాజకీయాలు ఇంట్లోకి రావు, ఆఫీస్‌లోకి పర్సనల్ మేటర్స్ రావు. అవి మేము గీసుకున్న కచ్చితమైన హద్దులు. ఇంట్లో ఉన్నప్పుడు ఆయనను నాన్నా అని పిలుస్తాను.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన
# దుల్కర్ సల్మాన్

- జూబ్లీహిల్స్ లోని రేవంత్ నివాసంలో మర్యాదపూర్వక భేటీ
- దుల్కర్ వెంట నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్
- దుల్కర్ కు శాలువా కప్పిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జూలై20,(నిజం చెపుతాం) మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, నిర్మాతలు స్వప్న దత్, చెరుకూరి సుధాకర్ ఆదివారం (జులై 20) నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి దుల్కర్ సల్మాన్‌ను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కాసేపు ముచ్చటించుకున్నారు. దుల్కర్ సల్మాన్ తెలుగు చిత్ర పరిశ్రమలో 'మహానటి', 'సీతారామం', 'లక్కీ భాస్కర్' వంటి స్ట్రయిట్ చిత్రాలతో గుర్తింపు పొందారు. ఇందులో మహానటి, సీతారామం స్వప్న దత్ నిర్మాతగా వైజయంతీ మూవీస్ బ్యానర్ పైనే వచ్చాయి.ప్రస్తుతం దుల్కర్ 'కాంత', ఆకాశంలో ఒక తార అనే చిత్రాల్లో నటిస్తున్నారు. కాంత చిత్రాన్ని రానా దగ్గుబాటికి చెందిన స్పిరిట్ మీడియా సంస్థ నిర్మిస్తోంది.

## నేటి నుంచి పార్లమెంటు
# వర్షాకాల సమావేశాలు

- జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు సమావేశాలు
- మొత్తం 21 సెషన్ల పాటు సమావేశాలు
- పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్న ఎన్డీయే సర్కారు



,జూలై20,(నిజం చెపుతాం) పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జూలై 21 (సోమవారం) నుంచి ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎనిమిది కొత్త బిల్లులను ప్రవేశపెట్టనుంది. మొత్తం 21 సెషన్లు జరగనుండగా, ఆగస్టు 12 నుంచి 18 వరకు రక్షాబంధన్ మరియు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విరామం ఉంటుంది.ఈ వర్షాకాల సమావేశాల్లో... ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బిల్లుల్లో జాతీయ క్రీడా పాలన బిల్లు, భూ-సంపద స్థలాలు, భూపరిరక్షణ మరియు నిర్వహణ బిల్లు, గనులు మరియు ఖనిజాల (అభివృద్ధి మరియు నియంత్రణ) సవరణ బిల్లు, జాతీయ యాంటీ-డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు, జన్ విశ్వాస్ (సవరణ) బిల్లు, భారతీయ నిర్వహణ సంస్థల (సవరణ) బిల్లు, మరియు పన్ను చట్టాల (సవరణ) బిల్లు ఉన్నాయి. అలాగే, ఆదాయపు పన్ను బిల్లు 2025ని కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ బిల్లును ఫిబ్రవరిలో సెలెక్ట్ కమిటీకి పంపించారు. బుధవారం ఈ కమిటీ తన నివేదికను స్వీకరించింది. దీనిని సోమవారం లోక్‌సభలో దీనిని సమర్పించే అవకాశం ఉంది. ఇంకా, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను పొడిగించడానికి మరియు రాష్ట్ర డిమాండ్ ఫర్ గ్రాంట్స్‌ను ఆమోదించడానికి పార్లమెంట్ అనుమతిని కోరనుంది. గోవా రాష్ట్ర శాసనసభ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్య సర్దుబాటు బిల్లు 2024, వ్యాపార నౌకాయాన బిల్లు 2024, మరియు భారతీయ ఓడరేవుల బిల్లు 2025 వంటి బిల్లులు కూడా లోక్‌సభలో ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయి.ఈ సమావేశాల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మరియు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా బ్లాక్‌తో సహా ప్రతిపక్షాల మధ్య వాడీవేడిగా సాగనుంది.



## జులై 23 నుంచి 26 వరకు
# మోదీ విదేశీ పర్యటన

- జులై 23 నుంచి 24 వరకు బ్రిటన్ లో పర్యటన
- 25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన

న్యూఢిల్లీ,జూలై20,(నిజం చెపుతాం) భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు బ్రిటన్, మాల్దీవుల్లో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, భద్రత మరియు ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా కొనసాగనుంది. బ్రిటన్ పర్యటన (జులై 23-24)బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు మోదీ జులై 23-24 తేదీల్లో యూకేను సందర్శిస్తారు. మోదీ యూకేలో పర్యటించడం ఇది నాలుగోసారి. ఈ సందర్శనలో భారత్-యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సీఎస్‌పీ) పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, ఆర్థికం, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై చర్చలు జరుగనున్నాయి. అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నాయకులు చర్చించనున్నారు.

## దేశానికి జాతీయ భాష
# అవసరం లేదు..

- హిందీ భాషా రగడపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- జైపూర్ లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్
- హిందీ జాతీయ భాష కాదని, దేశంలో అనేక అధికార భాషలున్నాయని వెల్లడి
- హిందీని బలవంతంగా రుద్దుతామంటే కుదరదని స్పష్టీకరణ




## మహంకాళి అమ్మవారికి బోనం ఎత్తిన
# ఎమ్మెల్సీ కవిత





హైదరాబాద్: భాగ్యనగరంలో ఆషాఢ మాస బోనాలు వైభవంగా సాగుతున్నాయి. ఆషాఢమాసం చివరి ఆదివారం కావడంతో ఇవాళ ఉదయం నుంచే పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. దీంతో భక్తులతో పలు ఆలయాలు కిక్కిరిసిపోతున్నాయి. భక్తి శ్రద్ధలతో భక్తులు అమ్మవార్లకు బోనాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు.ఆషాఢ మాస బోనాలు పండుగ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా హరిబౌలిలోని అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో బోనం సమర్పించి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు

## జూరాల ప్రాజెక్టుకు
# పోటెత్తిన వరద




## పాక్‌లో రుతుపవనాల ప్రభావంతో
# భారీ వర్షాలు..





- రుతుపవనాల ప్రభావంతో గత కొన్నిరోజులుగా దేశవ్యాప్తంగా భారీ వర్షాలు
- వర్షాకాలం ప్రారంభం నుంచి 202 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం
- మృతుల్లో 96 మంది పిల్లలు ఉన్నారని స్థానిక మీడియా వెల్లడి
- పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధికంగా 123 మంది మృతి
- పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు
- మృతుల్లో కనీసం 118 మంది ఇళ్ళు కూలిపోవడంలో మరణించారు

## 'రైడ్' సినిమా తరహాలో నకిలీ
# సీబీఐ దాడులు..

- ఢిల్లీలో ఘటన
- సీబీఐ అధికారులుగా నటించి బంధువు ఇంట్లోంచి రూ.3 లక్షల నగదు, ఆభరణాల దోపిడీ
- నిందితుల్లో ఒకరు 22 ఏళ్ల యువతి




## రష్యాలో
# భారీ భూకంపం..




- భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు
- కమ్చట్కా ద్వీపకల్పానికి సునామీ హెచ్చరికలు జారీ
- ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని అధికారుల సూచన

# ప్రజా సమస్యలపై ఉద్యమానికి సిద్ధంగా ఉండాలి చెక్క వెంకటేష్

ఆలేరు జూలై 20 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కౌన్సిల్ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు మండలంలోని గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలనీ, ప్రజా సమస్యలపై పోరాటానికి సిపిఐ కార్యకర్తలు ముందుండాలనీ, ప్రతి కార్యకర్త ప్రజల కోసం పనిచేసే సైనికుడిగా మారాల న్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో సిపిఐ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలని, పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆలేరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలన్న డిమాండ్‌తో జూలై 22న స్టేట్ బ్యాంక్ సమక్షంలో నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని, ప్రజలకు మరియు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు మాటూరు జానమ్మ, కందుల మధు, గుట్టిపాముల శ్రీనివాసరాజు, దారా ఓదయ్య, సరళ, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి జాతీయ భాష అవసరం లేదు

భారతదేశానికి జాతీయ భాష అవసరం లేదని, హిందీని తమపై రుద్దకూడదని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారిన హిందీ భాషా అంశంపై ఆయన మాట్లాడారు. జైపూర్‌లో జరిగిన టాక్ జర్నలిజం 2025లో భాగంగా జరిగిన చర్చలో భాష విషయంలో గట్టి వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశంలో కేటీఆర్, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి జాతీయ భాష గురించి అడగగా... హిందీ జాతీయ భాష కాదని, భారతదేశంలో అనేక అధికారిక భాషలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు."ఏ భాష అయినా భావవ్యక్తీకరణకు ఓ సాధనం మాత్రమే. అది ఒక సాంస్కృతిక చిహ్నం. భారత్ లో 20 అధికారిక భాషలు, 300 అనధికార భాషలు ఉన్నాయి. హిందీ మాట్లాడేవారు ఎక్కువ ఉన్నారని హిందీ భాషను మా మీద రుద్దుతామంటే కుదరదు. తెలుగు భాషను జాతీయ భాషగా చేయాలని ప్రతిపాదిస్తే మిగతా ప్రాంతాల వారు ఒప్పుకుంటారా? 70-80 ఏళ్ళు దేశం బాగుంటే, మళ్లీ జాతీయ భాష ఎందుకు?" అని ప్రశ్నించారు. హిందీ భాషకు బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించి, తెలుగు, బెంగాలీ భాషలకు ఎందుకు నిధులు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల ప్రజలపై తెలుగును రుద్దనప్పుడు హిందీని తమపై ఎందుకు రుద్దుతున్నారని ఆయన నిలదీశారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ అయినప్పటికీ, హిందీ నేర్చుకోవాలా వద్దా అనేది ప్రజలకే వదిలేయాలని, దానిని వారిపై బలవంతంగా రుద్దకూడదని ఆయన అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకట్ రామ్ రెడ్డి

రాజపేట, జూలై20(నిజంచెపుతాం)ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మోటకొండూరు తాజా మాజీ జెడ్పిటిసి వెంకట్ రెడ్డి తదితరులున్నారు.



# జూరాల ప్రాజెక్టుకు పోటెత్తిన వరద..

హైదరాబాద్: జూరాల ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు జూరాల ప్రాజెక్టు 19 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. కర్ణాటక, దాని చుట్టుపక్కల ప్రాంతాల నుండి 1.08 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో జూరాలకు వరద వస్తుండగా, 1.04 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వెళ్తున్నది. జూరాల ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో భారీ వర్షపాతం నమోదవుతుండటం, ఎగువ ప్రాంతాల నుండి వచ్చే ఇన్‌ఫ్లోలతో పాటు, జూరాల ప్రాజెక్టులో ఇన్‌ఫ్లోలు నిండిపోతున్నాయి. ఇక జూరాల ప్రాజెక్టు మొత్తం నీటిమట్టం71.23 శాతం, కాగా ప్రస్తుత నీటి నిల్వ స్థాయి 6.878 టిఎంసిలు ఉన్నది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ అని కూడా పిలువబడే జురాలా ప్రాజెక్ట్, తెలంగాణలోని కృష్ణా నదిపై ఉన్న ఒక ప్రధాన నీటిపారుదల, జలవిద్యుత్ ప్రాజెక్ట్ ఇది. ఈ జూరాల ప్రాజెక్టు మహబూబ్ నగర్ లోని కుర్వపూర్ నుండి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న రేవులపల్లి గ్రామం సమీపంలో ఉంది. 1995లో పూర్తయిన ఈ ప్రాజెక్ట్ కరువు పీడిత ప్రాంతాలకు నీటిపారుదల అందించడానికి, జలవిద్యుత్ శక్తిని ఉత్పత్తి చేయడానికి రూపొందించబడింది.


# ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ పాఠశాలలో స్థితిగతులు మారలేదు...

**- సమాచార హక్కు చట్టం 2005 సమాచార అధికారుల నోటీస్ బోర్డులో పేర్లు మారలే?**

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అరాకోరా వసతులు**

**- నిమ్మకు నీరెత్తినట్లు మండలవిద్యాశాఖ అధికారులు.**

**తూ తూ మంత్రంగా తనిఖీలు.**





డిండి జులై 20 నిజంచెపుతాం :డిండి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బంది సమాచార హక్కు చట్టం 2005 సమాచారం కొరకు అధికారుల పేర్లు గత ప్రభుత్వంలో పని చేసిన అధికారుల పేర్లు నోటీసు బోర్డుపై ఇప్పటికీ దర్శనం ఇస్తున్నాయి ప్రస్తుత ప్రభుత్వం 18 నెలలు పూర్తి చేసుకున్నప్పటికీ నేటి వరకు సమాచారకు హక్కు చట్టం 2005 నోటీస్ బోర్డ్ పై నవీకరణ చేయలేదు. గత ప్రభుత్వంలో ఉన్నటువంటి పేర్లను మార్చకుండా అలాగే ఉంచి విద్యార్థుల జ్ఞాపకశక్తినిపెంపొందించకుండావిద్యార్థులను ఎవరైనా మన ముఖ్యమంత్రి ఎవరు? మనవిధాశాఖాధికారి ఎవరు ? మనజిల్లా విద్యాశాఖాధికారి ఎవరు అని విద్యార్థులను ఎవరైనా ప్రశ్నిస్తే బోర్డులో వున్న పాత పేర్లు చెప్పడం విడ్డూరం. మండల విద్యాశాఖ అధికారి ఏం చేస్తున్నట్లు.? ఎవరైనాఅధికారిని అడిగితే నిర్లక్ష్యంగా సమాధానాలుఇస్తున్నారని ప్రజలువాపోతున్నారు .మొద్దు నిద్రపోతున్న విద్యా వ్యవస్థ. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి వెంటనే చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని సమస్యలను, అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా వచ్చేటట్లు చూస్తారని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# రష్యాలో భారీ భూకంపం.. సునామీ హెచ్చరికలు

రష్యాలో భారీ భూకంపం సంభవించింది. రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెట్రోపవ్‌లావ్‌స్కీ-కామ్చాట్కా నగరానికి 144 కిలోమీటర్ల దూరంలో పసిఫిక్ మహాసముద్రంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతకుముందు దాదాపు గంట వ్యవధిలోనే ఈ ప్రాంతంలో ఐదు భూకంపాలు నమోదైనట్లు యూఎస్‌జీఎస్ తెలిపింది. వీటిలో 7.4 తీవ్రతతో కూడిన భూకంపం వల్ల సునామీ వచ్చే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీంతో కమ్చట్కా ద్వీపకల్పానికి పసిఫిక్ సునామీ హెచ్చరికల కేంద్రం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే, ఆస్తినష్టం, ప్రాణనష్టం గురించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. ముందు జాగ్రత్తగా పౌరులు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా అధికారులు సూచించారు.

# పాక్‌లో రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు..

పాకిస్థాన్‌లో రుతుపవనాల ప్రభావంతో గత కొన్నిరోజులుగా దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతున్నట్లు సమాచారం. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం, వర్షాకాలం ప్రారంభం నుంచి ఇప్పటివరకు సుమారు 202 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో దాదాపు సగం మంది పిల్లలు ఉన్నారని తెలుస్తోంది. మృతుల్లో 96 మంది పిల్లలు ఉన్నారని స్థానిక మీడియా తెలిపింది. పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యధిక మరణాలు సంభవించాయి. ఇక్కడ 123 మంది మృతిచెందారు. ఖైబర్ పఖ్తుంఖ్వాలో 40 మంది, సింధ్‌లో 21 మంది, బలూచిస్థాన్‌లో 16 మంది, ఇస్లామాబాద్, ఆజాద్ జమ్మూకశ్మీర్‌లో ఒక్కొక్కరు మరణించారని ప్రముఖ పాకిస్థాన్ మీడియా సంస్థ జియో న్యూస్ నివేదించింది. మృతుల్లో కనీసం 118 మంది ఇళ్ళు కూలిపోవడంలో మరణించారు. అలాగే 30 మంది ఆకస్మిక వరదల్లో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు పిడుగుపాటు, విద్యుత్ షాక్, కొండచరియలు విరిగిపడటం వల్ల చనిపోయారు. కాగా, కుండపోత వర్షాలు కొనసాగుతున్నందున, జాతీయ అత్యవసర కార్యకలాపాల కేంద్రం (%చీజుూజ%) మొత్తం దేశాన్ని కవర్ చేస్తూ ప్రభావ ఆధారిత వాతావరణ హెచ్చరికలను జారీ చేసింది. ఖైబర్ పఖ్తుంఖ్వా, పంజాబ్, సింధ్, ఇస్లామాబాద్‌లోని వరద ప్రభావిత జిల్లాలను హై అలర్ట్‌లో ఉంచారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

**- లారీ డ్రైవర్ పై కేసు నమోదు**

చౌటుప్పల్, జులై20 (నిజం చెపుతాం) చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు చౌటుప్పల్ పెట్రోల్ మొబైల్-%×% వాహనాలు తనిఖీలు చేస్తున్న సమయంలో టిఎస్ 12%ఖూ%5453 నెంబర్ గల లారీని తనిఖీ చేయగా అందులో మొత్తం 30 పశువులు ఉన్నాయి. ఆవులు(18), ఎద్దులు (17)లను గుర్తించారు. ఈ పశువులను కొత్తగూడెం సంత నుండి కొనుగోలు చేసి, హైదరాబాదులోని బహదూర్ పుర తబేళాకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే పోలీసులు పట్టుకున్నారు. పశువులను అక్రమంగా తరలిస్తున్న సైదాబాద్ కు చెందిన డ్రైవర్ మహమ్మద్ మోహునుద్దీన్(40) పై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.



# 'రైడ్' సినిమా తరహాలో నకిలీ సీబీఐ దాడులు...

ఢిల్లీలోని వజీరాబాద్‌లో నకిలీ సీబీఐ అధికారులుగా నటించి బంధువు ఇంట్లోంచి రూ. 3 లక్షల నగదు, ఆభరణాలను దోచుకున్న ఓ మహిళా ట్యూటర్‌తో పాటు ఆమె ఇద్దరు సహచరులను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన జులై 10న సాయంత్రం 7:30 గంటల సమయంలో జరిగింది. అరెస్ట్ అయిన వారిలో 22 ఏళ్ల యువతి (కరవాల్ నగర్ నివాసి), కేశవ్ ప్రసాద్ (28), వివేక్ సింగ్ (20) ఉన్నారు. వీరు ఇస్రత్ జమీల్ అనే బంధువు ఇంటిని లక్ష్యంగా చేసుకొని, "ఓఖ్లా బ్రాంచ్ నుంచి వచ్చిన సీబీఐ అధికారులం" అని చెప్పి ఇంట్లో సోదాలు చేశారు. ఇస్రత్ జమీల్ సీజర్ మెమో కోరగా, నిందితులు ఆమె కుమార్తె నోట్‌బుక్‌లో నకిలీ పేర్లతో సంతకాలు చేసి, ఆభరణాలు, నగదు తీసుకుని పరారయ్యారు. ఇస్రత్‌కు అనుమానం రావడంతో పోలీసులను సంప్రదించగా, వారు వచ్చేలోపు నిందితులు పరారయ్యారు. వజీరాబాద్ పోలీసులు మోసం, దొంగతనం, హాని కలిగించేందుకు సన్నాహాలు చేసినట్లు భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) కింద కేసు నమోదు చేశారు. జులై 18న మహిళ, కేశవ్ ప్రసాద్‌లను మస్సూరీలో, వివేక్ సింగ్‌ను హరిద్వార్ లో అరెస్ట్ చేశారు. పోలీసుల వివరణ ప్రకారం, నిందితులు ఇంట్లోని అల్మరా లాక్‌ను బద్దలు కొట్టి, బంగారు, వెండి ఆభరణాలతో పాటు రూ. 3 లక్షల నగదును తీసుకున్నారు. దర్యాప్తులో భాగంగా రూ. 1.75 లక్షల నగదు, 29 బంగారు/వెండి ఆభరణాలు, నేరంలో ఉపయోగించిన మోటార్‌సైకిల్, నిందితులు ధరించిన బట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన సినిమాల్లో చూపించే దొంగతనాలను తలపించిందని, నిందితులు బాలీవుడ్ చిత్రం 'రైడ్' నుంచి స్ఫూర్తి పొంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు

# మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

ఆత్మకూర్(ఎం) జులై 20(నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యా గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పల్లెర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగ శ్రీనివాస్, కంబాలపెల్లి సురేందర్, దండు నవీన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు



# నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి.

**- పేరపల్ల గ్రామ భూ నిర్వాసితుల భారీ ర్యాలి.**

**- ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 20 ( నిజం చెపుతాం)నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం భూనిర్వసి తులకు బహిరంగ మార్కెట్ ధర కనుగుణంగా న్యాయమైన పరిహారము ఈవ్వాలని భూ నిర్వాసితుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు మచ్చేందర్ డిమాండ్ చేశారు .నారాయణపేట మండల పరిధిలోని పేరపల్లా గ్రామస్తులు గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డు నుండి పాత బస్టాండ్ మీదుగా ఆర్డీవో కార్యాలయం చేరుకోని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం కి వ్యతిరేకం కాదని భూ నిర్వాసితులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. బహిరంగ మార్కెట్ ధరకు అనుగుణంగా బేసిక్ ధరను నిర్ణయించి 2013 భూసేకన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తామన్న 14 లక్షలు రూపాయలు నష్టపరిహారం ఆమోద యోగ్యం కాదన్నారు. వివిధ గ్రామాలలో భూనిర్వసితులను అధికారులు బెదిరించడం సరికాదన్నారు. న్యాయమైన పరిహారం అందేదాకా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రాం మాట్లాడుతూ రైతులను బలవంతంగా ప్రలోబాలకు గురిచేసి భూసేకరణ చేయడం అన్యాయమన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం అధికారి అనిల్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఆ తర్వాత ర్యాలీగా మున్సిపల్ పార్కు దగ్గర జరుగుతున్న రిలే దీక్షలకు మద్దతు వెళ్లి కూర్చున్నారు కార్యక్రమంలో దామరగిద్ద తాండ మాజీ సర్పంచ్ బాబు నాయక్, గ్రామరైతులు పాల్గొన్నారు.



# ఘనంగా బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన కూరెళ్ల బిఆర్ఎస్ నాయకులు**

ఆత్మకూర్(ఎం) జులై 20(నిజం చెపుతాం) ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యా గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కూరెళ్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు బిక్షమయ్య గౌడ్ కి శాలువాతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించి శాలువాతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య బిఆర్ఎస్వి కార్యదర్శి కూరెళ్ల మాణికుమార్ తదితరులు పాల్గొన్నారు



## కాల్వ గ్రామంలో విడిసి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 20 (నిజం చెపుతాం) నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల్ కాల్వ గ్రామంలో ఆదివారం ఘనంగా బోనాల జాతర నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా ఇంటికి ఒక మహిళ బోనాలు నెత్తి మీద పెట్టుకుని ఆనందంతో చిందులేస్తూ ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతి ఒక మహిళ ప్రతి ఒక మహా పోచమ్మ గుడికి చేరుకొని పెరుగుతో ప్రతి మహా పూజమ్మ గుడిలో దేవుని విగ్రహాలకు పెరుగుతో అభిషేకాలు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ మహారాజు లింగన్న వైస్ చైర్మన్ రామ్ రెడ్డి క్యాషియర్ నరేష్ గ్రామస్తులు మరియు విడిసి సభ్యులు మహిళలు చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి పరామర్శ



లోకేశ్వరం, జులై 20 (నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని ఎడ్డూర్ పొట్పెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు ఆర్ష ముత్యం అనారోగ్యంతో బాధపడుతున్నారు విషయం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ స్థానిక నాయకులతో కలిసి ఆర్ష ముత్యం ను ఆదివారం పరామర్శించారు ఈ సందర్భంగా ముత్యం ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈయన వెంట బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, భోజ రెడ్డి దినకర్ తదితరులు ఉన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి...

**- తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులు , మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్**





జగిత్యాల, జూలై 20 (నిజం చెపుతాం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం అని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులు , మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారంజిల్లా కేంద్రంలోనీ తహసిల్ చౌరస్తాలోని ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్లా శ్యామ్ అధ్యక్షతన ప్రతి ఆదివారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణారావు లు పాల్గొనీ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూదేశానికి అంబేద్కర్ చేసిన అమూల్యమైన సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని అని అన్నారు. భారతదేశనికి అంబేద్కర్ అందించిన ఆలోచన విశ్వవ్యాప్తం అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలు, వెనుక బడిన వర్గాలు, మైనారిటీస్ కోసం అనేక పోరాటాలు మహనీయులు చేసారని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని రక్షణలు చాలా వెనుక బడిన వర్గాలు తెలుసుకోకుండా ఉన్నారు. ప్రతి ఆదివారం నిమ్న వర్గాలకు సంబందించిన ఒక ముఖ్యమైన ఆర్టికల్ పై వివరణ చెప్పువాల్సిందిగా సూచించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్నా ఇట్టి కార్యక్రమం ప్రతి మండల కేంద్రంలో నిర్వహించాలని ఆకాన్షించారు. రాజ్యాంగం పరిరక్షణ చేసుకోవాలని రాజ్యాంగన్ని మార్చే కుట్రలను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ అనే గొప్ప అత్యున్నత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నల్ల శ్యాముని అభినందించారు . అనంతరం నల్ల శ్యామ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక సూరి లాంటి వాడని భారత రాజ్యాంగ రాజ్యాంగాన్ని లిఖించిన ఒక గొప్ప మహా మేధావి కార్యక్రమాన్ని నిర్వహించే గొప్ప అవకాశం రావడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బొగ్గుగని కార్మిక సంఘము గౌరవ అధ్యక్షులుగా నియామకం పొందిన నేపత్యంలో కొప్పుల ఈశ్వర్ ని డిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ నల్లా శ్యామ్ , అంబేద్కర్ సంఘ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు న్యాయవాది రాగం రమేష్, ప్రధాన కార్యదర్శి మేనేని రవిందర్ రావు, సంయుక్త కార్యదర్శి అనంతుల కాంతారావు, గొల్లపల్లి మాజీ జడ్పిటిసి గోస్కుల జలందర్, మాధవరావు, బొల్లం రమేష్, నేరెళ్ల గంగారెడ్డి,మట్టిపూలు పత్రిక ఎడిటర్ తక్కళ్ళ దేవయ్య , అంబేద్కర్ సంఘ నాయకులు మద్దెల నారాయణ, న్యాయవాది నకుమల్ల లక్ష్మీనారాయణ, న్యాయవాది కంచి సురేష్ , కాయితి శ్రీనివాస్,పల్లె రవి, బొట్ల విజయ్, రతన్, చెనల్ల సుమన్, బొల్లం ప్రభాకర్, జవ్వాజి శంకర్, బత్తుల ప్రదీప్ రావు, పొనగంటి రాజయ్య, బుర్ర ప్రవీన్, పొనగంటి రాజారత్నం, ఐలేని ఆనందరావు, లక్ష్మణ్, దాసండ్ల కమలాకర్, పడిదం వెంకటేష్, నల్ల సురేష్, తూము వెంకటేష్,తూము పూర్ణచందర్, ముద్దమళ్ళ ప్రవీణ్ కుమార్, దాసరి లచ్చయ్య , కంటె అంజయ్య, బొంకంటి రవి, నర్ర రాజేందర్, కడమండ వెంకటి, ఆవారి చందు, భీమ సత్తయ్య, బలభక్తుల కిషన్, అటుకుల సులోచన, ఎడ్ల లక్ష్మిరవి చెందోలి సర్పంచ్,మ్యాదరి శ్రీహరి, దాసరి ప్రవీణ్, రాగం రమేష్, జనప వెంకటేష్, బుయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, మూగల జలందర్, సంగ మల్లేశం, శ్రీపతి మనోహర్, శమి , సాయికుమార్ , రాజేందర్ రావు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల కోసం పని చెయ్యాలి...



తలమడుగు జులై 20 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : మాల సంక్షేమ సంఘం తలమడుగు మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన పలువురికి సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా ఇటీవల జిల్లా అధికారులచే నియమితులైన డిస్ట్రిక్ట్ ఎస్సి ఎస్టి ఆట్రసిటీ విజిలన్స్ మానిటరింగ్ కమిటీ మెంబెర్ గా ఎన్నికైన ఐండ్ల శశికాంత్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఎన్నికైన నక్క ధనంజయ మరియు కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుని ఎన్నికైన చెన్నాల సాయి కిరణ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా జిల్లా అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లూరి భూమన్న హాజరు అయ్యారు వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి పదవులు అదేవిధంగా మండల స్థాయి పార్టీ పదవులు వచ్చినటువంటి ఇరువురిని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు ఎన్నికైనా వారికీ మరింత బాధ్యత గా ఉంటు బాధ్యతయుతంగా జనాలకి అందుబాటులో ఉంటూ మీ సేవలను నిత్యం జనాలకి అంకితం చేసే విధంగా మీ యొక్క కార్యచరణ సాగాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షులు గూకుంటి క్రాంతి కుమార్ ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్ మగిడి ప్రకాష్ మెట్టె కిరణ్ కుమార్ గడుగు పోచ్చన్న నేతుల గంగన్న బాతురి నరసింహులు ముత్యాల రవి సత్యనారాయణ శ్రీనివాస్ పలు గ్రామ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టులో ముత్యాలమ్మ జాతర

హుజూర్నగర్ మండలం జులై 20 నిజం చెపుతాం న్యూస్ (రూరల్)హుజూర్నగర్ మండలం లక్కవరం గ్రామంలో ముత్యాలమ్మ గుడిలో ఈరోజు గ్రామ పెద్దలు కుల పెద్దలు ముత్యాలమ్మ గ్రామ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగినదిఇట్టి సమావేశంలో గ్రామ పెద్దలు ఆగస్టు 3 వ తారీఖున ఆదివారముమన గ్రామంలో వేచి ఉన్న ముత్యాలమ్మ తల్లి జాతరను జరుపుకోవాలని నిర్ణయించినారు ముత్యాలమ్మ జాతరలో భాగంగా జులై 31 నుండి రెండో తారీకు వరకు అనగా గురు శుక్ర శనివారాలలో గ్రామంలో చల్ల కొండ ఎత్తే కార్యక్రమం ఆగస్టు మూడో తారీకు ఆదివారం రోజున ముత్యాలమ్మ జాతరను అత్యంత వైభవంగా జరిపించాలని నిర్ణయించడం జరిగినది కావున ఇట్టి కార్యక్రమంలో గ్రామ ప్రజలు ముత్యాలమ్మ జాతర కమిటీ మరియు



మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ వార్డు మెంబర్స్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులు పట్టుదలతో చదువులో ప్రతిభను సాధించాలి





**- మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి.**

నేరేడుచర్ల, జులై 20(నిజం చెపుతాం న్యూస్): సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఆదేశాల మేరకు చిల్లేపల్లి బాలికల గురుకుల పాఠశాల నందునేరేడుచర్లమండలవిద్యాధికారిసత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం విద్యార్థులకు ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత విద్యార్థులకు చదువుకోవడం వల్ల ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఆధునిక పోటీ ప్రపంచంలో పట్టుదలతోచదువుతూస్కిల్స్ఉపయోగించుకుంటూ ప్రతి ఒక్కరూ ఏదో ఒక లక్ష్యం పెట్టుకుని తమలో ఉన్న స్కిల్స్ ను ఉపయోగించుకుంటూ వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని, వారు ఏ లక్ష్యాన్ని ఎంచుకున్న ముందు ఎవరికి వారు స్వట్ ఎనాలసిస్ చేసుకోవాలి. అవరోధాలు అధిగమిస్తూ సమయాన్ని సరైన పద్ధతులు వినియోగించుకుంటూ కొత్తగా నైపుణ్యాలను నేర్చుకుంటూ లక్ష్యం దిశగా అడుగులు వేస్తూ ముందుకు వెళితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారని మన దేశ భవిష్యత్తు అంతా కూడా విద్యార్థుల మీదే ఆధారపడి ఉంటుంది. నేడు ఆధునిక ప్రపంచంలో విద్యార్థులకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి అందుబాటులో స్కిల్స్ కు సంబంధించిన టెక్నాలజీ కూడా మనకి అందుబాటులో ఉంది వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ ఉన్నత స్థితికి ఎదగాలి . దీని కోసం శీతల్ దేవి జీవిత కథను, కల్పనా చావ్లా లాంటి జీవిత చరిత్రలు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి 620 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుకరణ , ఆదిలక్ష్మి, అయేషా, బేబీ స్వాతి వనిత ప్రియదర్శిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## గ్రామాల్లో ఘనంగా బోనాల పండగ





**- ఆడపడుచుల బోనలు పోతురాజుల విన్యాసాలు**

**- వైభవం గా ఆషాడ మాసం బోనాలు**

తలమడుగు జులై 20 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : ఆషాడ బోనాల పండగ ను మండలం లోని ఆయా గ్రామాల్లో వైభవం నిర్వహించారు బోనాల పండగ తో ఆయా గ్రామాల్లో సందడి నెలకొంది భారంపూర్ గ్రామం లో మహాలక్ష్మి అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు మహిళలు ఇంటి ఆడపడుచులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపు గా తరలి వెళ్లి మంద పోచమ్మ బద్ది పోచమ్మ పెద్ద పోచమ్మ సమర్పించి గ్రామ పొలిమేర లో గల మహాలక్ష్మి అమ్మ వారి ఆలయానికి చేరుకొని అమ్మ వారికీ నైవేద్యం పట్టు వస్త్రాలు సమర్పించారు గ్రామస్తులు అందరు కలసి బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు శోభయాత్ర లో పోతురాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలసిన రూయ్యడి గ్రామస్తులు



తలమడుగు జులై 20 ( నిజం చెపుతాం ప్రతినిధి ) : రూయ్యడి గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను అయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా గ్రామం లోని పలు సమస్య లను ఎమ్మెల్యే కు విన్నవించారు ముఖ్యంగ గ్రామం లో అంతర్గత రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు కల్పించాలని అదే విధంగా ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ప్రభుత్వ పథకాలను గ్రామస్తులకు అందేలా చూడాలని కోరారు అన్ని సానుకూలంగా విన్న ఎమ్మెల్యే సాధ్యమైనంత త్వరగా అన్ని సమస్యలు పరిష్కరించేలా చూస్తానని తెలిపారు. ఎమ్మెల్యే ను కలసిన వారిలోగ్రామ అధ్యక్షులు బొజ్జ ప్రవీణ్ నక్క గంగన్న అల్లూరి సతీష్ రెడ్డి షేర్ల పోచన్న నక్క వేణు సంద సుధాకర్ వీపుల్ రెడ్డి రాకేష్ పోచన్న దత్తు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిపిఎం పట్టణ నాయకుల నగేష్, రామ్మూర్తిని పరామర్శించిన .

**- మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి.**



నేరేడుచర్ల, జులై 20(నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో ఎఫ్. సి. ఐ గోదాం వద్ద వారం రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి లకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిని సిపిఎం పార్టీ తెలంగాణరాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి కార్యదర్శి వర్గ సభ్యులు నాగర పాండు,ఆదివారం నాడు పరామర్శించి వారి ఆరోగ్య క్షేమాల గురించి తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది . వారి వెంట సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షుడుకి ఘన సన్మానం

కోదాడ,జూలై 20( నిజం చెపుతాం ) కోదాడ పట్టణంలోని 22వార్డులో మాజీ కౌన్సిలర్ కోట మధు గారి ఆధ్వర్యంలో ఇటీవల కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అసోసేషియన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మన 22 వార్డు పెద్దలు %ాదీచీ% ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ గారికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అదే విధంగా అందరూ ప్రత్యకమైన అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు దొంగరి సుధాకర్ ,గుండు శ్రీనివాస్ ,రాజు ,మాధవరావు ,షేక్ ఇస్మాయిల్ ,పెద్దోజు వీరచారి , బొడ్డుపల్లి శ్రీనివాస్ చారి ,యూత్ పెద్దలు శ్రీరామ్ రవికుమార్,కొత్తపల్లి రవి, రాచకొండ సత్యం,బొర్రా వంశీ నాని,అప్పికట్ల ఉపేందర్,తరుణ్ రెడ్డి,జయ కృష్ణ ,రాక్ స్టార్



యూత్ టీమ్ దినేష్,దీపక్,సిద్దు, బాలసాయి,సాయి,నితిన్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# అద్వానంగా రోడ్డు... ధర్నా... అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం


నాగారం జులై 20.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని పస్తాలా గ్రామానికి వెళ్లే రోడ్డు అద్వానంగా, గుంతలు ఏర్పడి, ప్రమాదకరంగా, తయారయిందని గ్రామ యువకులు ఆదివారం ధర్నా నిర్వహించినారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు, నాయకులు, పట్టించుకోవడంలేదని వారు అన్నారు, అనంతరం సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. రోడ్డు వేస్తేనే స్థానిక ఎన్నికల్లో పాల్గొంటామని లేదంటే ఎన్నికలను బహిష్కరిస్తామని వారు అన్నారు. అధికారులు, నాయకులు, స్పందించి రోడ్డు వేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల అశోక్, అనిల్, శ్రీకాంత్,




వినయ్, సంతు, వికాస్, జాన్, సతీష్, మధు, కృష్ణ, చరణ్, మనోహర్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# పల్లె పెద్ద పెత్తనం...

నాగారం జులై 20.నిజం చెపుతాం గ్రామీణ ప్రాంతాల్లో వివాదాలను సులభంగా తక్కువ ఖర్చుతో త్వరితగతిన పరిష్కరించేందుకు కుల సంఘాల ప్రతినిధులు, పెద్దమనుషుల పంచాయితీలు ఉపయోగపడుతున్నాయి. ఇలాంటి పంచాయితీలు అనేక సమస్యలను పరిష్కరిస్తున్నాయి... అయితే ఇదే సమయంలో గొడవలకు దారి తీస్తున్నాయి, మరి కొన్ని సందర్భాల్లో హింసను తీసుకునే స్థాయికి తీసుకెళుతున్నాయి. సమస్యల పరిష్కారం కోసం రాణా మెట్లు ఎక్కుతున్న బాధితులకు పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని కొంతమంది సలహా ఇస్తున్నారని, దీంతోనే అనూహ సంఘటన చోటు చేసుకుంటున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దమనుషులు పక్షపాతంగా వ్యవహరించడం, అధికార దుర్వినియోగం, చట్టంపై అవగాహన లోపంతోనూ, కొన్ని పంచాయితీలు దారి తప్పుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లోక్ అదాలత్, కోర్టుల్లో, తేల్చుకోవాల్సిన ఆర్థికపరమైన వివాదాలు,



కుటుంబాల సమస్యల పరిష్కారాల కోసం ప్రవేట్ వ్యక్తులను ఆశ్రయించడంతో సమస్యలు, గొడవలకు, హింసను, పేరేపిస్తున్నాయని నిపుణులు చెపుతున్నారు

# డాక్టర్ సాయి చందన్ జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ జూలై 20 నిజం చెపుతాం న్యూస్ జన్మదిన సందర్భంగా అనాధ ఆశ్రమం నందు అన్నదానం ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర్లుపిల్లలు ఉన్నత స్థానం లో ఉండాలిహుజుర్నగర్ పట్టణ కేంద్ర నందు గల జీప్సీ అనాధ ఆశ్రమం నందు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బాణావత్ వెంకటేశ్వర్లు కుమారుడు డాక్టర్ సాయి చందన్ ఎమ్మెస్ సర్జన్ పుట్టినరోజు సందర్భంగా జీప్సీ అనాధ ఆశ్రమం నందు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు అతిదులు గా బి ఆర్ఎస్ఉద్యమ నాయకులు, నియోజకవర్గ నాయకులు న్యాయవాది నగేష్ రాథోడ్, ముల్కపల్లి రాంబాబు, దొడ్డ నర్సింహా రావు, కోలా శ్రీనివాస్ గౌడ్,హన్ను, మేరీగా సాయి, జీప్సీ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దన్వాల్‌లి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ పిల్లలకు అన్నదానం చేయడం గొప్ప అదృష్టం అని, పిల్లలు భవిష్యత్ లో ఉన్నత స్థానం లో ఉండాలని, ప్రతి తల్లి దండ్రులు తమ పిల్లల మరియు వారి ఇష్టమైన వారి పుట్టినరోజు జరుపుకోవాలని అనుకుంటే అనాధ ఆశ్రమం నందు అనాధ పిల్లల సమక్షంలో



జరుపుకోవాలని వారి సంతోష పడే విషయం లో పాలు పంచుకోవాలని వారి కోసం కొంతలో కొంత అనాధ పిల్లల కోసం సమయం కేటాయించి వారితో సమయం గడపాలనిసంతోష సందర్భంగా చేసుకొనే వేడుకలలో వారిని భాగస్వామ్యం చేయాలనుకుంటే వారితో గడపాలని వారిని వేడుకలో భాగస్వామ్యం చేయాలనీ ఈ సందర్బంగా వారు పేర్కొన్నారు.

# మేళ్ళచెరువు మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మేళ్ళచెరువు మండలం జులై 20 నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో ఈరోజు కలెక్టర్ అకస్మక తనిఖీ చేసినారు మేళ్ళచెరువులోనే ఉన్నటువంటి తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ ని ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని నాణ్యత మైన విద్య బోధన నాణ్యత మైన భోజనం అందించాలని విద్యార్థులు మౌలిక వసతులు ఎలాంటి రాజిపడకూడదని ఉపాధ్యాయులను అధికారులను హెచ్చరించినాడు ఈ కార్యక్రమంలో సూర్యాపేట యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ నాయక్ పాల్గొని స్కూల్ లో విద్యకు మౌలిక వసతులకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చినాడు మరియుఉపాధ్యాయులు భవనం యజమాని మరియు విద్యార్థులు పాల్గొన్నారు



# అమ్మవారి పలారం బండి ఊరేగింపులో పాలుగోన్న కర్చర్ల ఎల్లేష్.

శేరిలింగంపల్లి, జులై 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు కానాపూర్ లో ఆషాఢమాసం బోనాల పండుగను సందర్భంగా అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమం లో భాగంగా ప్రేమతో ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు ఆప్తులు, తమ్ముళ్లు అందరితో కలిసి అమ్మవారిని దర్శించుకుని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఆ అమ్మవార్ల అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నాము! కర్చర్ల ఎల్లేష్ శేరిలింగంపల్లి 106 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్.



# వన మహోత్సవం - పచ్చదనపు పండుగ

### - లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల, జులై 20(నిజం చెపుతాం న్యూస్):లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో వన మహోత్సవ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షత ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్యక్షులు గుండ్రెరెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ "పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మొక్కలు నాటటం ఒక చిన్న పని అయితే, దీని ఫలితం ఎంతో మహత్తరమైనది. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ కారణంగా భూగోళం వేడెక్కుతోంది. దీన్ని అరికట్టే మార్గం ఒక్కటే మొక్కలు నాటటం, చెట్లను సంరక్షించటం,తెలిపారు . ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ లయన్ కొణతం సీతారాంరెడ్డి, బట్టు




మధు, ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి,క్లబ్కోశాధికారిసరికొప్పులనాగేశ్వరరావు,లయన్స్ క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు, తక్కెళ్ళ నాగార్జున, పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

కేశంపేట జూలై 20(నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలో కొండారెడ్డిపల్లి గ్రామంలో వడ్ల శాంతయ్య మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న టీఆర్ఎస్ యువ నాయకులు, మానవత్వం మహనీయుడు ప్రేమ్ కుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంతక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన, ప్రేమ్ కుమార్ గౌడ్ కి మృతుడి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి , కొక్కళ్ళ కుమార్ , దశరథ్ , మహ్మద్ , తక్రుభ్ , మాధవ్ , శ్రీశైలం , వడ్ల ఖాజా తదితరులు ఉన్నారు.



# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉందాం

### - మహమ్మద్ బషీరుద్దీన్ ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ తెలంగాణ..

శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పెట్ జులై 20 ఆదివారం( నిజం చెపుతాం న్యూస్)రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాను.మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ చెబుతుంది. ఈ నేపథ్యంలో అవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో పౌరులు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటిస్తారని ఆశిస్తున్నాను. మరీ ముఖ్యంగా



పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరుతున్నాను. వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్త గా ఉండాలని సూచిస్తున్నాను.విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు గతంలో చూశాం. కావున ప్రతి ఒక్కరు వ్యక్తిగత జాగ్రత్తలు చాలా ముఖ్యం. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికే అప్రమత్తమై పనిచేస్తుంది. జిహెచ్ఎంసి, డిఆర్ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్, హైడ్రా బృందాలు సహాయక చర్యలను చేపడుతున్నాయి. అన్నిటికన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తున్నాను

# బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు..

శేరిలింగంపల్లి, జులై 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :– ఆదివారం రోజున అమ్మవారి బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతి నగర్ అమ్మ వారి ఆలయంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ కట్టా వెంకటేష్ గౌడ్ ఆహ్వానం మేరకు అమ్మ వారిని దర్శించిన తెలుగు దేశం పార్టీ నాయకులకు ఆలయ అర్చక బృందం అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించి ఆశీస్సులను అందజేశారు. అనంతరం మియాపూర్ బస్ బాడీ వద్ద గల శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ కమిటీ తరపున శాలువలతో సత్కరించి ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ చే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి సన్నిధి లో శాలువాలతో సత్కరించి అమ్మ వారి ఆశీర్వచనాలు అర్చక బృందం చే అందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం.ఆర్.కే చౌదరీ మాట్లాడుతూ.. శాంతి నగర్ అమ్మవారి ఆలయ కమిటీ నిర్వాహకులకు,మియాపూర్ శ్రీ కనకదుర్గా కాళీమాతా ఆలయం నిర్వహణ కమిటీ సభ్యులకు తెలుగు దేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజల కు





బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతీ ఒక్కరికీ అమ్మవారి కృపా కటాక్షములు ఉండి వారి వారి రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఎం ఆర్ కే చౌదరీ తో పాటు మియాపూర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ కి చెందిన నాయకులు తులసీ చౌదరి, అభిజిత్, రాజేష్, చేబ్రోలు నరేశ్, చిన్నా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాలను సందర్శించిన బిజెపి నేత రవికుమార్ యాదవ్..

శేరిలింగంపల్లి, జులై 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఆదివారం బోనాల పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారబోయిన రవికుమార్ యాదవ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు ఆలయాలను సందర్శించిన అనంతరం మక్తా మహబూబ్ పేట్ లోని పోచమ్మ దేవాలయం ను సందర్శించిన మారబోయిన రవికుమార్ ని ఆలయ కమిటీ వారు శాలువా తో సత్కరించి, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకులచే ఆశీర్వాదాలు వారికి అందజేశారు. అనంతరం ఎం.రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ఆలయ కమిటీ సభ్యులకు ధన్య వాదాలు తెలుపుతూ.. పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మ దయ అందరి పై ఉండాలనీ, ప్రజల కి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి పార్టీ నేతలు గుండె గణేష్ ముదిరాజ్, శివరాజు, శ్రీను, రాము, బాబు, శ్రీధర్, నరేశ్ , రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శ ఆర్థిక సహాయం

**- అమనగల్ మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి...**

మాడ్గుల జులై 20 (నిజం చెపుతాం): మండల పరిధిలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం యాదయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆమనగల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి యాదయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పడాల కృష్ణయ్య,రాములు,జంగయ్య, అంజయ్య,దుర్గాప్రసాద్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జులై 20 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఆషాఢ బోనాల పండుగను పురస్కరించుకుని బీహెచ్ఈఎల్ శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి, చందానగర్, నల్లగండ్ల, గుల్మోహర్ పార్క్, రాజీవ్ గృహకల్ప, సందయ్య నగర్, శాంతినగర్, శివాజీ నగర్ మరియు డివిజన్ లోని వివిధ అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొని.. ప్రత్యేక పూజలు నిర్వహించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ . అనంతరం ఎంఐజి ఫేస్ 1 లోని ఎల్లమ్మ తల్లికి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. అనంతరం తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జభవాని అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు వివిధ సంప్రదాయాలను గౌరవించాల్సి ఉందన్నారు. బోనాల వేడుకలకు ప్రాముఖ్యత పెరిగిందని తెలిపారు. కార్పొరేటర్ తో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గడ్డం రవి యాదవ్, ఆయా టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంబారి (ఏనుగు) పై సబ్జమండి మహంకాళి అమ్మవారి ఊరేగింపు

**- ఘనంగా నల్ల పోచమ్మ, మహంకాళి దేవి అమ్మవార్లకు సామూహిక బోనాలు...**
**- కార్వాన్ దర్బార్ మైసమ్మకు పట్టు వస్త్రాలను సమర్పించిన కలెక్టర్ హరిచందన...**





గండిపేట్, జులై 20 (నిజం చెపుతాం) బోనాల జాతరలో భాగంగా కార్వాన్ సబ్జీ మండి నల్ల పోచమ్మ, మహంకాళి దేవి అమ్మవార్లకు ఘనంగా సామూహికంగా భక్తులు బోనాలను సమర్పించారు.ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు బారులు తీరారు. బస్తీలు, కాలనీలు అమ్మవారి నామస్మరణంతో మారు మ్రోగుతుండగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నేతలు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాల్లో పాల్గొంటూ అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. చల్లంగా చూడు తల్లి అంటూ వేడుకుంటున్నారు. కార్వాన్ సబ్జీమండి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ నల్లపోచమ్మ – మహంకాళి దేవి అమ్మవార్ల 103వ బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. పోతరాజుల విన్యాసాలు, కళాకారుల నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ మహిళా భక్తులు బోనంతో మహంకాళి దేవాలయం నుండి సామూహికంగా బయలుదేరడంతో చిన్నారులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని నటరాజ్ నగర్ లోని నల్ల పోచమ్మ ఆలయంలో బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా (ఏనుగు) అంబారీ పై కొనసాగిన అమ్మవారి ఘటం ఊరేగింపు కార్యక్రమం నేత్రపర్వంగా కొనసాగింది. బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు దొర్థుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్, కోశాదికారి దేశబోయిన గోపాల్, కమిటీ సలహాదారులు కట్ట రాజయ్య, గూడబోయిన శివరత్నం, జలగరి వేణు, కట్ట శివరాజ్, బుర్ర వేణు కుమార్, కట్ట నర్సింగరావు, ఆవుశెట్టి శ్యాంసుందర్, గుడుమని అశోక్ కుమార్, గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్ పూజ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో జిల్లా కలెక్టర్ హరి చందన ప్రభుత్వ తరఫున పట్టువస్తులను సమర్పించారు. కాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ కవిత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. లంగర్ హౌస్ లోని శ్రీ బుజిలీ మహంకాళి, బాపు ఘాట్ లోని గుండు పోచమ్మ ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో బోనాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో కోయల్కర్ గోవింద్, వసంత రెడ్డి, సంజయ్, కోయల్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం ఆర్ ఫ్ చెక్ లను అందజేసినా తంబూరు దయాకర్ రెడ్డి

పాలేరు, జూలై 20 ( నిజం చెపుతాం న్యూస్ ) 20-07-2025 న పాలేరు నియోజక వర్గం నేలకొండపల్లి మండలం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబురి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా నాచేపల్లి గ్రామస్తులు బండి కల్యాణి కి సి ఎం ఆర్ ఫ్ చెక్ లను అందించినారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నేపూసల సీతారాములు మరియు నాచేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముండ్రా నాగ ప్రసాద్, మాజీ ఎంపిటిసి రామకృష్ణ, గారపాటి లక్ష్మి నారాయణ, మండల నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆదివారం సైతం తమ డ్యూటీలో నిమగ్నమైన భద్రాచలం ట్రాఫిక్ పోలీస్

**- ట్రాఫిక్ రూల్స్ పాటించండి సురక్షితంగా ఉండండి,అని అంటున్న భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ తిరుపతి.**

భద్రాచలం జూలై 20( నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలో నూతనంగా ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన తిరుపతి, తనదైన శైలిలో ప్రతిరోజు ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయాలు కలగకుండా ట్రాఫిక్ జాములు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తూ, ప్రతిరోజు ఉదయం సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకప్ చేస్తూ, హెల్మెట్ ధరించాలని తనదైన శైలిలో చెప్తూ తన సిబ్బందితో చెప్పిస్తూ భద్రాచలంలో ఒక ప్రశాంతమైన వాతావరణంలో ట్రాఫిక్ కేసులు రాస్తూ యువతలో మార్పు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారుఅంతేకాకుండా తనదైన శైలిలో భద్రాచలంలో ఉన్న ఆటో కార్మికులకు అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి నిబంధనల గురించి చెప్తూ వారితో కూడా మంచిగా మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని తనదైన శైలిలో చెప్పు భద్రాచలంలో ప్రజల మన్ననలు పొందుతున్న భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మరియు సిబ్బంది.



# ఒక జర్నలిస్టు స్ఫూర్తి దాయకమైన ఆలోచనే మెగా వైద్య శిబిరం





**- సరికొత్త కార్యక్రమాలకు మొదటి అడుగు**
**- కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**
**- గ్రామ ప్రజలు తమ సంతోషకరమైన ఆత్మీయతతో కార్యక్రమాన్ని జయప్రదం చేశారు**

జూలై 20 (నిజం చెపుతాం న్యూస్ ప్రతినిధి) వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండల నలబండ బోడు గ్రామంలో జూలూరుపాడు ప్రెస్ క్లబ్ సీనియర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబండబోడు గ్రామంలో నిరుపేదలకు ఆరోగ్య సేవలు అందించడం గొప్ప విషయం అన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ప్రెస్ క్లబ్ సీనియర్స్ అధ్యక్షుడు కొలిపాక చంద్రశేఖర్ ను మరియు కమిటీ సభ్యులను అభినందించారు ఆపై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామమైన నలబండబోడు గ్రామం గత పది సంవత్సరాల నుండి స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎటువంటి కేసులు లేకుండా ఉత్తమమైన గ్రామంగా ఉందని గ్రామ ప్రజలను అభినందించారు గ్రామంలో ప్రతి తల్లిదండ్రులు పిల్లలను మంచిగా చదివించాలని దగ్గరలో ఉన్న పట్టణాలకు పంపించడం ద్వారా గ్రామంలో ఉన్నటువంటి మిగతా వారంతా చదువుకోవాలని సూచించారు అడవి ప్రాంతానికి దగ్గరగా ఉన్న గ్రామం కనుక విషపురుగుల నుండి జాగ్రత్తగా ఉండాలని,వర్షాకాలం మొదలైనందున వైరల్ ఇన్ఫెక్షన్స్ సోకకుండా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు ఇక ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా చూయించుకున్న వారు ఈ ఒక్క నెల మందులను వాడి వదిలేయకుండా డాక్టర్లను కలుస్తూ అవసరమున్న మేరకు క్రమం తప్పకుండా ఔషధాలను వాడాలని ప్రజలకు కోరారు ఈ కార్యక్రమానికి డీఎస్పీ అబ్దుల్ రెహమాన్,జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్బిసిఐ శ్రీనివాస్,హెడ్ కానిస్టేబుల్ దయానంద్ మరియు పోలీస్ సిబ్బంది నల్లబండబోడు బచ్చల లక్ష్మయ్య అశోక్ కిషోర్ కొరసా రమేష్ ఉసికెల వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎవరికీ షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు..

**- తెలంగాణ ప్రభుత్వం సంచలన హెచ్చరిక**



పాలేరు, జూలై 20 ( నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణలో రానున్న ఐదు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది.దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలను దోమ తెరలతో కప్పి వేయాలని సూచించింది. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఆహారం, నీటి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య శాఖ పేర్కొంది.రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలను దోమ తెరలతో కప్పి వేయాలని సూచించింది. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఆహారం, నీటి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య శాఖ పేర్కొంది. కాచి చల్లార్చిన నీటినే తాగాలని పేర్కొంది.పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించింది. జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆరోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా దోమల వ్యాప్తి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని వైద్య శాఖ పేర్కొంది. ఇంటి పరిసరాల్లోని సెప్టిక్ ట్యాంకులు, ఇతర నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించింది.వర్షాకాలంలో సాధారణంగా ప్రజలు జలుబు, జ్వరం, దగ్గు వంటి లక్షణాలు ఇబ్బందులు పడుతుంటారని.. ఒక్కోసారి ఇవి తీవ్రమైన అంటువ్యాధుల లక్షణాలు కూడా మారొచ్చని అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. బయటి వ్యక్తులతో కరచాలనం (హ్యాండ్ షేక్) వీలైనంతగా తగ్గించాలని.. శానిటైజర్ తో చేతులను పరిశుభ్రంగాఉంచుకోవాలని వైద్యారోగ్య శాఖ సూచనలు చేసింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన తంబూరి దయాకర్ రెడ్డి

పాలేరు, జూలై 20 ( నిజం చెపుతాం న్యూస్ )పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి క్యాంపు కార్యాలయంలో పొంగులేటిశ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ తుంబురూ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా మోటాపురం గ్రామానికి చెందిన జర్పుల శైలజా, దిశాంత్కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లం శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ నాయకులు రావెల్ల కృష్ణారావు, చావా కృష్ణమూర్తి, భూక్యా లక్ష్మణ్, భూక్యా బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లు లేని నిరుపేదల కోసం - భట్టి విక్రమార్క కల నిజమవుతోంది

పాలేరు, జూలై 20 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇల్లు లేని పేదల కోసం వారి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం కార్యక్రమం కొనసాగుతోంది.ఆదివారం ముదిగొండ గ్రామంలో కొంతమంది లబ్ధిదారులకు శంకుస్థాపనలు జరగగా, వారి ఇంటి నిర్మాణాలకు శుభారంభం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఐ ఎన్ టి యు సి ముదిగొండ మండల అధ్యక్షులు ఉ సికలరమేష్,కాంగ్రెస్ పార్టీ ముదిగొండ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కొమ్ము నరసింహారావు,బూరుగు శ్రీను, మల్లెల ఉపేందర్,ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ పథకాన్ని నిత్యం ముందుకు నడిపిస్తూ, పేద



ప్రజల కలలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్న డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు. వారి మార్గదర్శకతలో రాష్ట్రం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది.

# 117వ వార్షిక బోనాల బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న, రామగుండం ఎమ్మెల్యే

రామగుండం జూలై 20, (నిజం న్యూస్) హైదరాబాద్ లో ఘనంగా జరుగుతున్న శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి 117వ వార్షిక బోనాల బ్రహ్మోత్సవాలలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ ఎం.ఎస్.రాజ్ ఠాగూర్ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు,మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంలో ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు,రథోత్సవం మరియు శోభాయాత్రల్లో భక్తులతో కలిసి,పాల్గొన్న రాజ్ ఠాగూర్.అమ్మవారికి ప్రత్యేకంగా బోనం సమర్పించి,రాష్ట్ర ప్రజలు శాంతి, సమృద్ధి,ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల్లో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉంది.ఇది మన భక్తి, భౌతిక స్థితిని ప్రతిబింబించే పండుగ మాత్రమే కాక,సమాజ సమైక్యతకు చిహ్నం కూడా అన్నారు.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "బోనాల పండుగ మన చారిత్రక గర్వకారణం. ఇలాంటి వేళల్లో ప్రజలతో మమేక మవుతూ,వారికి



అండగా ఉండటం ఒక ప్రజాప్రతినిధిగా నా ధర్మం" అన్నారు ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు ఆతిధిగా వ్యవహరించారు.మరియు ఈ పండుగ నిర్వహణను విజయవంతంగా,పూర్తి చేయడానికి శ్రమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# సోమరం గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్ విజయవంతం





### - టి పి సి సి ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి పెద్దఎత్తున గ్రామస్తుల ఘనస్వాగతం..

తొర్రూరు జూలై19 (నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని సోమరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీటీసీ క్లస్టర్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరయ్యారు..గ్రామానికి రాగానే హనుమండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి గ్రామస్తులు పెద్ద ఎత్తున డీజే సప్పులు, డోలు వాయిద్యాలు, కోలాటలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టుకొని, వారిని కలిసారు. కాంగ్రెస్ కార్యకర్తలు జెండాలు పట్టుకొని హర్షధ్వానాలతో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ అభిమానం, మద్దతు తెలియజేశారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఝాన్సి రాజేందర్ రెడ్డి . పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి అజెండాను స్పష్టంగా ప్రజలకు చేరవేయాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని చెప్పారుపార్టీ నాయకత్వం మార్గదర్శకత్వంలో గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అభివృద్ధిని తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఘన విజయంతో గెలిపించాలన్న కృతనిశ్చయంతో పని చేయాలని కార్యకర్తలను ఉత్సాహపరిచారు.ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ బ్లాక్ హమ్యా నాయక్ , మండల అధ్యక్షులు, సుంచు సంతోష్ , పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్ , మాజీ సర్పంచ్ విద్యాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల కోఆర్డినేటర్స్ చందులాల్, చాపల బాబు రెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు, నియర్ నాయకులు పొనుగుటి సోమేశ్వరరావు, పెదగాని సోమయ్య, ధరావత్ సోమన్న, రాజేష్ నాయక్, అశోక్ రెడ్డి, పింగిలి ఉష, యూత్ నాయకులు రాజేష్ నాయక్, రాజేష్ యాదవ్, సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది.


# ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

జడ్చర్ల జూలై20, (నిజం చెపుతాం) పట్టణంలోని కౌరం పేట శివాలయంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పత్తికొండ రామ్ హనుమాన్ చాలీసా పారాయణన్నీ విలపించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు



# పోచమ్మ బోనాలతో కదిలి వచ్చిన,మేడిపల్లి రజక కుటుంబీకులు

రామగుండం జులై 20, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని,పాత మూడోవ డివిజన్ మేడిపల్లి విలేజిలో రజక సంఘం అధ్యక్షులు పోసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో..ఆదివారం రోజున,మడేలయ్య మరియు పోచమ్మ బోనాలతో రజక కుటుంబ సభ్యులు బోనాలు ఎత్తుకొని,డప్పు సప్పులతో..ఆనంద ఉత్సవాల మధ్యన, మడేలయ్య మరియు పోచమ్మకు మొక్కులు అప్పగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కొత్తగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అంతరించిపోతున్న పురాతనమైన దేవతలను ఈతరానికి పరిచయం చేస్తూ,ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుని, బోనాలతో తరలివచ్చిన ప్రతి ఒక్క నా..కుటుంబ సభ్యులు రజక సోదరి, సోదరీమణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానని,కొత్తగా ఏర్పడిన ఒకటోవ డివిజన్ మేడిపల్లి విలేజీని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో..అభివృద్ధిలో నంబర్ వన్ గా.. తీర్చిదిద్దుతానని ప్రతి కుటుంబానికి,మడేలయ్య స్వామి మరియు పోచమ్మ దీవెనలు ఉండాలని అందరూ కూడా, ఆయురారోగ్యాలతో..సుఖ సంతోషలతో,ఉండాలని రామగుండం



నియోజకవర్గం ను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న అబివృద్ధి ప్రదాత.. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కుటుంబానికి కూడా, దేవతల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని మడిపల్లి మల్లేష్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో..డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్,రజక సంఘం అధ్యక్షులు పోసాల శ్రీనివాస్,నస్పూరి శ్రీనివాస్,మెరుగు అభిషేక్ తో పాటు, యువకులు,రజక కుటుంబాలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సముచిత స్థానం కల్పించాలని,మంత్రి శ్రీధర్ బాబుకి వినతి





రామగుండం జూలై 20, (నిజం న్యూస్) ఎన్టిపిసి,నేతకాని/మహర్ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని,సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు విన్నవించారు.ఈ మేరకు ఆయన ఆదివారం తన బృందంతో.. హైదరాబాదులో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేతకాని/మహర్ కులస్తులు 15 లక్షలకు పైగా ఉన్నారని,నూటికి ఎనభై శాతం ప్రజలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉండడంవల్ల ఆర్థికంగా,రాజకీయంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చినట్లు నేతకాని/మహర్ కులానికి కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నేతకాని/మహర్లను నామినేటెడ్ పదవుల్లో తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నేతకాని/మహర్ కులస్తుల జనాభా నిష్పత్తి ప్రకారం సర్పంచ్ లు,ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లు కేటాయించాలని తెలిపారు.ప్రతి సంవత్సరం నేతకాని కులస్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పొలాల అమావాస్య,సీతంపేట దీపావళి బతుకమ్మ పండుగలకు సెలవు దినాలు ప్రకటించి, ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు.అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో నేతకాని/మహర్ కులస్తులకు సముచిత స్థానం కల్పిస్తానని,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామణి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్,చందనగిరి శివప్రసాద్,బందెల రాజశేఖర్,బందెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేసిన మండల కాంగ్రెస్ నాయకులు.

ఏటూరునాగారం(ములుగు) జులై20 నిజం చెవుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మరియు మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు...లబ్ధిదారుల వివరాలు:1.చిడురాల లక్షపతి -60,000/-2.చేరుకుల శ్రీమతి -21,000/-3.అంతటి సునీత -35,500/-4.పడల రూపవిత -47,500/-5.వావిలాల చాటమ్మ -21,000/-6.గగురి శకుంతల -11,000/-7.మామిడి పద్మ -17,000/-8.గద్దల సమ్మక్క -60,000/-9.కుమ్మరి సమ్మయ్య -14,000/-10.తాటిపెల్లి జ్యోతి -50,000/-11.పొనగంటి ధనలక్ష్మి -27500/12.రత్నం సారయ్య -51,000/- గల లబ్ధిదారులకు 3,64,000/- రూపాయలు గల చెక్కులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఏసిఎస్ వైస్



చైర్మన్చెన్నూరిబాలరాజు,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,టౌన్ అధ్యక్షులు ఎండీ సులేమాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్,టౌన్ అధ్యక్షులు బండారి లక్కీ,శివాలయం కమిటీ చైర్మన్ మాడుగురి ప్రసాద్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ సిరాజ్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్,మండల సహాయ కార్యదర్శి ఉమ్మనేని రమేష్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# జీడీకే.వన్ ఇంక్లైన్ లో..కేబుల్ దొంగలను పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బంది

రామగుండం జూలై 20, (నిజం న్యూస్) శనివారం రాత్రి జీడీకే-1 ఇంక్లైన్ మోరీ దగ్గర కేబుల్ కట్ చేస్తున్నారని సమాచారంతో.. ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి ఆదేశాల మేరకు, జూనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అక్బర్ అలీ నేతృత్వంలో.. సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ నిర్వహించారు. ఇందులో ఇద్దరు దొంగలు ఎస్.కే రఫీ బాబా,కన్నూరి రాజేందర్ ఇద్దరూ బాపూజీ నగర్ కు చెందినవారు.40 మీటర్ల ఆర్మర్ కేబుల్ (విలువ సుమారుగా.. 715,000) రూ.తో పట్టుబడ్డారు.వారి వద్ద నుండి బ్లేడ్ గొడ్డలి స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆపరేషన్ లో.. పీ.చంద్ర గౌడ్, ఆనందరావు (ఏ సి టి ఎస్ టీం),ఈ. రాజేశ్వరరావు,ఎం డి అబ్దుల్ వహీద్( ఎం టి ఎఫ్ టీం),ఎన్.రాజన్న (సెక్యూరిటీ గార్డ్),కే. బాపు,రఫీక్ (ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది) పాల్గొన్నారు చాకచక్యంగా దొంగలను పట్టుకున్న సెక్యూరిటీ సిబ్బందిని ఆర్ జీ.వన్-1 ఏరియా జీ.ఎం లలిత్ కుమార్ అభినందించారు.



# జనార్ధన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పిటిసి మహమ్మద్ ఖాసీం

గూడూరు ప్రతినిధి జులై 20 నిజం చెబుతాం గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామపంచాయతీ తోటదస్సు తండాకు చెందిన యువ నాయకుడు జనార్ధన్ రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని వారి ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలుమాల సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చినగూడూరు మాజీ జడ్పిటిసి మహమ్మద్ ఖాసీం ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ గూడూరు ఎంపీపీ చెల్పురి వెంకన్న, చక్రుతండా మాజీ సర్పంచ్ మంగ బాలాజీ నాయక్ గార్లు





మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ




కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 20(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 4,95,860 విలువైన చెక్కులను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు (లావణ్య వెంకన్న), జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, స్థానిక మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మల్లెల లక్ష్మణ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆలయ ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం



జడ్చర్ల జులై 20, (నిజం చెపుతాం) పట్టణంలోని 25వ వార్డులో పురాతనమైన చౌడమ్మగుట్ట ఆలయ ప్రహరిగోడ పునర్నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత భూమిపూజ చేశారు. మౌలికవసతుల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వ నిధులతో పట్టణంలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికల రూపొందించినట్లు తెలిపారు. మాజీజడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్లు రాజు, లత, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం అట్టర్ ప్లాప్...

- ఆత్మీయ సమ్మేళనం అంటే అర్థం ఏమిటి భూపాల్ నాయక్ జి.
- జర్నలిస్టులతోటి ఆత్మీయ సమ్మేళనం అసలు జరిగిందా?
- భూపాల్ నాయక్ ఏమి ఆశించి ఈ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు?
- జర్నలిస్టు జర్నలిస్టు కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చేస్తాను అన్న భూపాల్ నాయక్.
- గత ఎలక్షన్ల కంటే ముందు ఇదే మాట చెప్పినట్లు గుర్తు.
- మరి జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీ ఈనాటి వరకు కూడా అయ్యిందా? అదే మాటను ఇప్పుడు చెప్పాడు ఇది ఎప్పుడు అవుతుంది.?
- గతంలో ఇచ్చిన హామీ తుంగలో తొక్కినట్టేనా?.
- నిజంగా భూపాల్ నాయక్ జర్నలిస్టుల మంచి గురించి ఆలోచించే వాడే అయితే ఈ నాసిరకం హెల్మెట్లు ఇచ్చేవాడా?.
- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం అని చెబుతూ, తన వ్యాపార అభివృద్ధి గురించి జరిగిన సమావేశం లాగా కనిపించింది. అని విలేకరులు గుసగుసలాడటం వినిపించింది.



- భూపాల్ నాయక్ జి ఆత్మీయ సమ్మేళనం అంటే దాని నిర్వచనం తెలుసా?.
- భూపాల్ నాయక్ జి మీ రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం ఆత్మీయ సమ్మేళనం పేరుతో జర్నలిస్టులనుమోసగించకండి.

మహబూబాబాద్ జూలై 20, టౌన్ రిపోర్టర్ హెచ్ ప్రవీణ్ ( నిజం న్యూస్ )మహబూబాబాద్ జిల్లాలో కొరివి మండల పరిధిలోని కందికొండలో తన వ్యవసాయ క్షేత్రంలో కిసాన్ పరివార్ అధినేత నునావత్ భూపాల్ నాయక్ జిల్లాలోని పత్రికా విలేకరులతో ఆత్మీయ సమ్మేళనం పేరుతో గత వారంలో ఒక ప్రకటన జారీ చేయడం జరిగింది.దీనికి సంబంధించి ఈరోజు జిల్లాలోని పలు మండలాలలో ఉన్న పాత్రికేయులు భూపాల్ నాయక్ వ్యవసాయ క్షేత్రానికి తరలి వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పాత్రికేయుల సమావేశం లో భూపాల్ నాయక్ మాట్లాడుతూ, పాత్రికేయులకు, పాత్రికేయుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పాలసీని చేపిస్తానని అంటూ తన వ్యాపార అభివృద్ధికి సంబంధించిన సమస్యలపై మాట్లాడారు. గత సమావేశాలలో కూడా జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీ ఇప్పిస్తానని అన్నారే కానీ ఇంతవరకు అతీగతీ లేదని కొందరు జర్నలిస్టులు గుసగుసలాడుతున్నారు. అసలు భూపాల్ నాయక్ కు ఆత్మీయ సమ్మేళనం అంటే ఏందో తెలుసా? అంటూ మరికొందరు జర్నలిస్టులు అనుకోవడం వినిపించింది. గతంలో జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి మళ్లీ 10 లక్షల ఇన్సూరెన్స్ పాలసీ హామీని,అదే మాట అనడం హాస్యాస్పదంగా ఉంది అని జర్నలిస్టులు చెవులు కొరుకున్నారు. దూర ప్రాంతాల నుండి భూపాల్ నాయక్ పై అభిమానంతో వచ్చిన జర్నలిస్టులు తన బైకల్లో కార్లలో పెట్రోల్ పోయించుకొని వ్యయ ప్రయాసల కోర్చి సమావేశానికి హాజరైనారు. చివరకు జర్నలిస్టులకు నాసిరకం హెల్మెట్లను ఇచ్చారని విమర్శిస్తూ, తన వ్యాపార అభివృద్ధికి రియల్ ఎస్టేట్ వ్యాపారులను పిలిపించుకొని జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనాన్ని అవమానపరుస్తూ సమావేశం ముగించారు.


# కొత్తగూడలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ




కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 20(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 4,95,860 విలువైన చెక్కులను కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు (లావణ్య వెంకన్న), జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్, మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, స్థానిక మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్, మల్లెల లక్ష్మణ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.


# బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక...





- జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి చేరిక..
- పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 20 (నిజం చెపుతాం)దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట్ మండలం నిజాలపూర్ గ్రామానికి చెందిన నిజలపూర్ మాజీ సర్పంచ్ బీసన్న మరియు బిఆర్ఎస్ నాయకులు వెంకట్రాంరెడ్డి, గాజుబండ శేఖర్, పిబి నవీన్, సిబి. వెంకట్, సిరిపురం ఆంజనేయులు, చింతకాయల రాజు, మందడి బాబు,జాజాల మారుతితో పాటు 31 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు.. నేడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరామని పేర్కొన్నారు.

# సోమారం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- 'స్థానికం'లలో మద్దతుగా నిలవాలి
- పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద



తొర్రూరు జూలై20( నిజం చెప్పుతాం)తన రాజకీయ అభివృద్ధికి అన్నివేళలా అండగా నిలిచిన సోమారం గ్రామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తెలిపారు.ఆదివారం మండలంలోని సోమారం గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ.....సోమారం ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా తన నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, తన దుఃఖంలో, సంతోషంలో గ్రామ ప్రజలు భాగస్వాములయ్యారని.. వారి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. త్వరలో తన తల్లి పేరిట ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నానని, దానికై రూ.25 లక్షలు డిపాజిట్ చేయబోతున్నట్లు స్పష్టం చేశారు. ట్రస్టు ద్వారా గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా ఆదుకుంటానని తెలిపారు. ట్రస్టును సైతం గ్రామస్తులే నిర్వహిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ నాయకులను కలుపుకొని పోవడానికి కృషి చేయాలని, నాయకులను కలుపుకోకపోవడం వల్ల పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. తాను బ్రాహ్మణుడినని.. తనకు పెళ్లి మంత్రాలు వచ్చు... చావు మంత్రాలు వచ్చునని పేర్కొన్నారు. 2001 నుంచి తాను చెప్పినవారు గెలిచారని... అదే కోవలో తాను చెప్పిన మేరకు తాజా ఎన్నికల్లో ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డి విజయం సాధించిందని తెలిపారు. మనకు మద్దతుగా నిలిచిన వారికి అండగా ఉంటామని, ఇబ్బందులు కలిగిస్తే తగు రీతిలో సమాధానం చెప్తామని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాను బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు జాటోత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ లు తమ్మడపల్లి సంపత్, బానోతు చందులాల్, దర్శల కర్ణాకర్, యాకాంతం, స్థానికులు పాల్గొన్నారు.

# లాల్ దర్వాజ బోనాల పండుగ లో పాల్గొన్న అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 20 (నిజం చెపుతాం) హైదరాబాద్ లో బడంగ్ పేట లో జరుగుతున్న లాల్ దర్వాజ బోనాల పండుగ కు ప్రత్యేక హాహ్వానితులగా హాజరై అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ హైదరాబాద్ లో బోనాల పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుతున్నారని హా మహా తల్లీ అశీరవడం తెలంగాణ మొత్తం ప్రజల మీద ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమం లో రంగాపురం కృష్ణారెడ్డి రవిప్రకాష్ రెడ్డి బాలిరెడ్డి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

# కానాయిపల్లి బొజ్జన్నను పరామర్శించినా రావుల

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 20 (నిజం చెపుతాం) నేడు హైదరాబాద్ బంజర హిల్స్ రోడ్ నెంబర్ 12 టి ఎక్స్ హాస్పిటల్లో తుంటిలో కాలు ఆపరేషన్ చేయించుకున్న కానాయపల్లి బొజ్జన్నను హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి కానాయపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పోతులపల్లి యాదయ్య సాగర్ తదితరులు రావుల వెంబడి ఉన్నారు.



# శుభకార్యానికి హాజరైన టిడిపి గౌస్..

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 20 (నిజం చెపుతాం) వనపర్తి మున్సిపల్ 23వ,వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందిమల్ల రాములు అంబిక దంపతుల కుమార్తె ప్రణవి, కుమారుడు హరీష్ల ల సారీ ఫంక్షన్, మరియు పుట్టు పంచె కార్యక్రమం నాగవరం శ్రీనిధి మిని ఫంక్షన్ హాల్ నందు నేడు మధ్యాహ్నం ఘనంగా జరిగింది, ఇట్టి శుభకార్యానికి ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి గౌస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్లా (ఆనంద్), మైనార్టీ నాయకులు మహ్మద్ వహీద్ తదితరులు పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.



# అవసరమైతే ముద్రగడను జగన్ ఎయిర్ లిఫ్ట్ చేయమన్నారు: చిర్ల జగ్గిరెడ్డి

వైసీపీ నేత, కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురికావడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన కాకినాడ మెడికేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో, కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి కాకినాడ వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముద్రగడను పరామర్శించారు. ఆసుపత్రిలో ఉంటూ తండ్రి బాగోగులు చూసుకుంటున్న ముద్రగడ కుమారుడు గిరితో మాట్లాడారు. ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం చిర్ల జగ్గిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం బాగానే ఉందని వెల్లడించారు. జగన్... ముద్రగడ కుమారుడు గిరితో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని

# కార్మికులకు ఏ కష్టం వచ్చినా ముందుంటా



**- సలాది.**

కాకినాడ, జూలై 20 (నిజం ప్రతినిధి): స్థానిక వలస పాకల కోరమండల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు ఆదివారం ఫ్యాక్టరీ ఎదురుగా శాంతియుతంగా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పాతాళ శ్రీనివాస్ అధ్యక్షతన అట్టహాసంగా జరిగాయి. 18 విభాగాల్లో పనిచేసే 600 మంది కార్మికులు కలిసికట్టుగా రెండవసారి పాతాళ శ్రీనివాసును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ హైకోర్టు న్యాయవాది వలసపాకల మాజీ ఉప సర్పంచ్ జనసేన సీనియర్ నాయకులు సలాది శ్రీనివాస్ బాబు మర్యాదపూర్వకంగా పాతాళ శ్రీనివాసును కలిసి పూలమాలవేసి సాలువ తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాయవాది సలాది మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రెసిడెంట్ పాతాళ శ్రీనివాస్ రాత్రానకా పగలనకా కార్మికుల కోసం ఏ కష్టం వచ్చినా శ్రమించి వారికి ఎన్నో సేవలు అందించారని ఇలాంటి వ్యక్తిని నేను చూడలేదని గతంలో కార్మికులు రాత్రిపూట ఫ్యాక్టరీ నుండి బయటికి వెళ్ళేటప్పుడు వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నా దృష్టికి రావడంతో విద్యుత్ షాక్ తో మాట్లాడి వీధిలైట్లు కూడా వేయించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ప్రెసిడెంట్ పాతాళ శ్రీనివాస్ మాట్లాడుతూ మీకు ఏ కష్టం వచ్చినా ఒక నాయకుడిగా కాకుండా ఒక సేవకుడిగా సైనికుడి లా పనిచేస్తానని వచ్చే రెండు సంవత్సరాలు కార్మికులకు ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడి వాళ్లకి రావలసిన ఇంటెసివ్ ఇప్పించడానికి సహకరిస్తానని అన్నారు.అలాగే లీగల్ అడ్వైజర్ గా రెండవసారి సలాది శ్రీనివాస బాబును ఉండాలని కార్మికుల తరపున కోరగా సలది సానుకూలంగా స్పందించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ రాజు, జనరల్ సెక్రెటరీ వళ్లు దుర్గాప్రసాద్, సెక్రటరీ సిహెచ్ వి రమణ, ట్రెజరర్ కే లక్ష్మణరావు, ప్రాపకాండ సెక్రటరీగా పి రాజు లను కార్మికులు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఏసుబాబు, భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక




కాకినాడ, జూలై 20 (నిజం ప్రతినిధి): కాకినాడ పట్టణమునందుగల ఆదిత్య మహిళల కళాశాల సెమినార్ హాలు నందు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నూతన కార్యవర్గ అధ్యక్షురాలుగా డాక్టర్ నల్లమిల్లి సుగుణ (తూర్పుగోదావరి) ప్రధాన కార్యదర్శి గా గుణ్ణం కృష్ణమోహన్ (పశ్చిమగోదావరి) కోశాధికారిగా ఆకుల చంద్ర కళావతి (కడప) ఉపాధ్యక్షురాలుగా కె.సూర్యలక్ష్మి దేవి (గుంటూరు) సహాయ కార్యదర్శి గా జి. నవీన్ గారు(ప్రకాశం) కార్యవర్గ సభ్యులుగా నంద్యాల రాధిక (కర్నూల్)డి.అశోక్ బాబు (గుంటూరు)లు ఎన్నిక అయినారు. ఈ ఎన్నికలకు ఫెన్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్ ఏ ఐ నుండి పరిశీలకులు గా అశోక్ దుదారె స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సేప్ప్ నుండి వి.సతీష్ (సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ కోచ్) డి ఎస్ ఏ కాకినాడ వారు పరిశీలకులు ( అబ్జర్వ్) గా విచ్చేశారు నూతన కార్యవర్గ సభ్యులు 2025 నుండి 2029 వరకు కొనసాగుతారు అని ఫెన్సింగ్ అసోసియేషన్ మెంటర్ నాగం సతీష్ బాబు తెలియచేశారు.

# కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి...



మద్యం కుంభకోణంలో భారీ దోపిడీకి పాల్పడ్డారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్ర విమర్శలు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి, ఇప్పుడు అరెస్ట్ చేస్తే కక్ష సాధింపు చర్యలంటారా? అని మండిపడ్డారు. డిజిటల్ చెల్లింపులు లేకుండా వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారిని సిట్ అధికారులు విచారణ చేస్తూ నిందితులను ఒక్కొక్కరినీ అరెస్టు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కుంభకోణంలో ప్రజలకు, విచారణ అధికారులకు సమాధానం చెప్పకుండా... కక్షసాధింపు అనడం సరికాదని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని వైసీపీ అధినేత జగన్‌పైనా విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు హత్యలు, దాడులు, అక్రమ కేసులతో అరాచక పాలన సాగించి, ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యం కుంభకోణంలో నిందితుల ఆస్తుల జప్తుకు విజయవాడ కోర్టు ఇటీవల అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, రూ.32 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఆగస్టు 1లోపు నిందితులకు నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని మంత్రి వెల్లడించారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోందని, నిందితులను ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టం చేశారు...

# అర్హులను మరిచారు... అనర్హులకు కట్టబెట్టారు



- ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కాంగ్రెస్ కార్యకర్తలకు పెద్దపీట
- బోరుమంటున్న నిరుపేదలు
- ఎమ్మెల్యే అనుచరుల కనుసన్నల్లో తతంగం
- అన్యాయం అని తెలిసిన నోరెత్తని అధికారులు, ప్రతిపక్ష నాయకులు







చర్ల జూలై 20 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ఇంటికల నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.అయితే ప్రస్తుతం ఈ పథకం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఉపయోగపడింది తప్ప ఏ ఒక్క నిరుపేదకు చేరలేదు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ ప్రకటించగానే అదే పార్టీకి చెందిన చోటామోటా నాయకులు ఎమ్మెల్యే అనుచరులమంటూ పేదోడికి ఇందిరమ్మ ఇండ్లు అందకుండా చేశారు.ఒకే ఇంట్లో ముగ్గురు నలుగురు వ్యక్తులకు ఇందిరమ్మ ఇండ్లను కట్టబెట్టారు.ఈ దృశ్యాలు చూసిన నిరుపేదలు ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు.ఎవరి లబ్ధి కోసం ఇందిరమ్మండ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టారని నిలదీస్తున్నారు? కార్యకర్తలకు ఇచ్చేటప్పుడు పేదలకు ఇస్తున్నామని చెప్పుకోవడం ఎందుకని మండిపడుతున్నారు.ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక తీవ్ర చర్చకు దారి తీసిందనే అని చెప్పాలి... కాంగ్రెస్ నాయకులు తమ తమ బంధువులకు సొంత వారికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కట్టబెట్టడంతో నిరసనలు వెల్లువెత్తుతున్నాయి... అయితే ఈ విషయమై సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాత్రం తమకేమి తెలియదంటున్నారు ఎమ్మెల్యే చుట్టూ చేరిన కొందరు చోట మోట నాయకులు చేసిన తప్పిందమే తప్ప మరోకటి లేదంటున్నారు.. ప్రభుత్వం పేదోడి కోసం తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మండలంలో అభాసు పాలవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తం పార్టీకి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి...

### అన్యాయమని తెలిసిన నోరెత్తని అధికారులు....

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరిగిందని కొందరు అధికారులకు తెలిసినప్పటికీ వారసైతం నోరెత్తడానికి భయపడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం కొందరు అధికారులను ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భాగస్వామ్యం చేసింది అయినప్పటికీ వారి ప్రమేయం లేకుండానే కొందరు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేశారు.ఈ ఎంపిక నిరుపేదలకు తీవ్ర అన్యాయం చేసింది.నిరుపేదలు ఎప్పటిలాగే పాడుబడిన గుడిసెలను నమ్ముకుని జీవిస్తున్నారు.అసలు ఎవరి లబ్ధి కోసం ఇందిరమ్మండ్ల పథకం అనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.అర్హులకు అన్యయ్య జరగడంతో అటు అసలైన నాయకులు,కార్యకర్తలు మౌనం వీడడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.ఇందిరామ లబ్ధిదారులు ఎంపిక ఎమ్మెల్యే కూడా తెలియదా?అనేది ప్రశ్నగా మారింది ఒకవేళ తెలిస్తే అనార్హులకు ఇండ్లు ఎలా కేటాయిస్తారనే ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అనర్హులను ఎంపిక చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి....

### ఎమ్మెల్యే అనుచర్ల కనుసనల్లోనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు? ...

భద్రాచలం ఎమ్మెల్యే అనుచర్ల మంటూ ఆయన చుట్టూ చేరిన కొందరు చోట మోట నాయకులు ఇందిర ఇండ్లను అర్హులకు అందకుండా చేశారనే ప్రచారం జోరుగా సాగుతుంది.వారు చెప్పిన వాళ్ళకి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని నిజమైన పేదలను విస్మరించి కొద్దిగా గొప్ప ఇండ్లున్న వాళ్లకు మళ్ళీ ఇండ్లను కట్టబెట్టారనే విమర్శలు వ్యక్మవుతున్నాయి..... కమిటీ ఎంపిక చేసిన లిస్టులో ఒకరి పేరు ఉంటే ఎమ్మెల్యే అనుచర్లమంటూ చెప్పుకునేవాళ్లు... చేసిన లిస్టులో మరొకరి పేర్లు వచ్చాయి అంటూ ప్రచారం సాగుతుంది.అయితేఈ విషయమై సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమకేమీ తెలియదని చేతులు దులుపుకుంటున్నారు.అయితే అసలైన అర్హులకు అన్యాయం జరిగిన మాట వాస్తవమేననే అభిప్రాయాలను వెల్లబుస్తున్నారు....

# బోనాలు అంటే ఏమిటి?...

**- తెలంగాణ రాష్ట్రంలో ఆషాఢ బోనాల పండగ విశిష్టత ఏంటి**
**- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత బోనాల పండుగను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు**

జూలై 20 (నిజం చెపుతాం) న్యూస్ వైరా ప్రతినిధి గోగులు వెంకటేశ్వర్లు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఆషాఢ బోనాల పండగ అంటే గ్రామదేవత అమ్మవారిని పూజించే పండుగ భోజనం ప్రకృతి బోనం వికృతి బోనం అంటే భోజనం దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారుచిన్నముంతలో పానకం పోస్తారు దానిపై దివ్వె పెట్టి బోనంపై జ్యోతిని వెలిగించి జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తారు

### బోనంలో ఏముంటుంది?..

వేటపోతు మెడలో వేప మండలు కట్టి వ్యాధి నిరోధక శక్తిని పెంచే పసుపు కలిపిన నీరు వేపాకుల్ని చల్లుకుంటూ భక్తులు ఊరేగింపుగా గ్రామదేవతల ఆలయాలకు తరలివెళ్లి బోనాలు సమర్పిస్తారు ఇలా బోనాల సమర్పణ వల్ల దేవతలు శాంతించి అంటు వ్యాధులు రాకుండా కాపాడుతారని భక్తుల విశ్వాసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఈ బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారుభోజనం అని అర్థం కలిగిన బోనం దేవికి సమర్పించే నైవేద్యం మహిళలు వండిన అన్నంతో పాటు పాలు,పెరుగు, బెల్లం,కొన్నిసార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని మట్టి ఇత్తడి లేక రాగి కుండలలో తమ తలపై పెట్టుకుని డప్పుతో ఆటగాళ్ళు తోడ్కొని రాగా దేవి గుడికి వెళ్తారు మహిళలు తీసుకెళ్ళే ఈ బోనాల కుండలను చిన్న వేప రెమ్మలతో పసుపు,కుంకుమ, బియ్యం పిండి ముగ్గుతో అలంకరించి దానిపై ఒక దీపం ఉంచడం జరుగుతుంది మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, డొక్కాలమ్మ, అంకాలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ మున్నగు పేర్లు కల ఈ



గ్రామ దేవతా గుళ్ళను ఎంతో సుందరంగా అలంకరిస్తారు

### ఆచారాలు...

బోనాల సందర్భంగా పోతురాజు వేషధారి'ఆషాఢ' మాసంలో దేవి తన పుట్టింటికి వెళుతుందని నమ్మకం,అందుకే భక్తులు ఈ పండుగ సమయంలో దేవిని దర్శించుకుని తమ స్వంత కూతురు తమ ఇంటికి వచ్చిన భావనతో భక్తి శ్రద్ధలతోనేగాక ప్రేమానురాగాలతో బోనాలను ఆహార నైవేద్యంగా సమర్పిస్తారు..ఈ తంతును ఊరడి అంటారు వేర్వేరు ప్రాంతాల్లో పెద్ద పండుగ,వంటల పండుగ వంటి పేర్లతో పిలుస్తారు కాలక్రమేనా తర్వాత కాలంలో బోనాలుగా మారిందిబోనాల సందర్భంగా పొట్టేళ్ళ రథంపై అమ్మవారిని ఊరేగింపు చేస్తారు పూర్వకాలంలో ఈ పండుగ రోజున దుష్ట శక్తులను పారద్రోలటానికి ఆలయ ప్రాంగణంలో ఒక దున్నపోతును బలి ఇచ్చేవారు నేడు దున్నపోతులకు బదులు కోడి పుంజులను పొట్టేళ్ళను బలి ఇవ్వడం ఆనవాయితీగా మారింది

### ఊరేగింపు ఇలా...

ఈ పండుగ రోజున స్త్రీలు పట్టుచీరలు నగలు ధరిస్తారు పూనకం పట్టిన కొందరు స్త్రీలు తలపై కుండని(బోనం) మోస్తూ డప్పుతో లయబద్ధమైన మోతలకు అనుగుణంగా దేవిని స్మరిస్తూ నర్తిస్తారు బోనాలను మోసుకెళ్తున్న మహిళలను దేవీ అమ్మవారు ఆవహిస్తారని విశ్వాసము మహంకాళి అంశ రౌద్రాన్ని ప్రతిబింబిస్తుంది కావున ఆమెను శాంతపరచడానికై ఈ మహిళలు ఆలయమును సమీపించు సమయములో వారి పాదాలపై మిగిలిన భక్తులు నీళ్ళను కుమ్మరిస్తారుతమ భక్తికి చిహ్నంగా ప్రతి భక్తబృందమూ ఒక తొట్టెలను (కాగితమూ,కర్రలతో కూర్చబడిన చిన్న రంగుల పరికరము) సమర్పించడం ఆచారంగా వస్తూ ఉంది బోనాల పండుగ సందోహం గోల్కొండ కోట లోని గోల్కొండ ఎల్లమ్మ ఆలయం వద్ద మొదలలై లష్కర్ బోనాలుగా పిలువబడే సికింద్రాబాదులోని ఉజ్జయిని మహంకాళి ఆలయము,బల్కంపేట్ లోని ఎల్లమ్మ దేవాలయాల మీదుగా ఓల్డ్‌సిటీ ప్రాంతానికి చేరుకుంటుంది

### పోతురాజు ఎలా ఉంటాడంటే..

దేవీ అమ్మవారి సోదరుడైన పోతురాజును ప్రతిబింబించే ఒక మనిషి చేత పండుగ సమూహాన్ని నడిపించడం ఇంకొక ఆనవాయితీ పోతురాజు పాత్రను పోషించే వ్యక్తి గంభీరంగా బలశాలిగా ఉంటాడుఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ,కాలికి గజ్జెలు కలిగి చిన్న ఎర్రని ధోతీని ధరించి డప్పు వాయిద్యానికి అనుగుణంగా ఆడతాడు పోతురాజు భక్త సమూహము ముందు ఫలహారం బండి వద్ద నర్తిస్తాడు అతను పుజాకార్యక్రమాల ఆరంభకుడిగా భక్త సమూహానికి రక్షకుడిగా భావించబడాతాడు కొరడాతో బాదుకొంటూ వేపాకులను నడుముకు చుట్టుకుని,అమ్మవారి పూనకములో ఉన్న భక్తురాంద్రను ఆలయములోని అమ్మవారి సమక్షానికి తీసుకెళతాడువిందు సంబరాలు బోనాలు పండుగ దేవికి నైవేద్యము సమర్పించు పండుగ కావడం చేత ఆ ప్రసాదాన్ని కుటుంబ సభ్యులు అతిథులతో పాటు స్వీకరిస్తారునివేదనానంతరం మాంసాహార విందు భోజనం మొదలౌతుంది పండుగ జరిగే ప్రాంతాలలో వేపాకులతో అలంకరించబడిన వీధులు దర్శనమిస్తాయి జానపద శైలిలో ఉండే అమ్మవారి కీర్తనలతో నిండిన మైకుసెట్ల హోరులో పండుగ వాతావణం విస్పష్టంగా ప్రస్ఫుటమౌతుంది

### రంగం అంటే ఏమిటి...

రంగం పండుగ రెండవ రోజు ఉదయం జరుగుతుంది ఈ రంగం కార్యక్రమంలో పోతరాజు వేషం వేసిన వ్యక్తికి పూనకం వస్తుంది ఆ విక్రుతమైన కొపాని తగ్గించెందుకు అక్కడవున్న భక్తులు కొమ్ములు తిరిగిన మేకపోతును అందిస్తారు పొతరాజు తన దంతాలతో ఆ మేక పోతును కొరికి,తల, మొండెం వేరు చేసి పైకి ఎగురవేస్తాడు(గావు పెట్టడం) ఈ కార్యక్రమం జాతర ఊరేగింపు తరువాత జరుగుతుంది ఘటం ఉత్సవం రంగం తర్వాత జరుగుతుంది హరిబౌలిలోని అక్కన్న మాదన్న దేవాలయము వారి ఘటముతో ఏనుగు అంబారీపై,అశ్వాల మధ్య అక్కన్న,మాదన్నల నడుమ ఊరేగింపు మొదలయ్యి సాయంత్రానికి కన్నుల పండుగగా నయాపుల్ వద్ద ఘటముల నిమజ్జనతో ముగుస్తుంది ఈ పండగను మధ్యతరగతి వారు శ్రామికులు వాళ్ళ కష్టాలను గట్టెక్కించమని భక్తీ శ్రద్దలతో పూజిస్తారుముఖ్యంగా మన భాగ్యనగరం (హైదరాబాద్), లస్కర్ (సికింద్రాబాద్) జంట నగరాల్లో జరిగే బోనాల పండుగ అంగరంగవైభవంగా జరుగుతుందిఅందుకే మన తెలంగాణ ప్రభుత్వం బోనాల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించిందిమొదట గోల్కొండ జగదాంబిక ఆలయంలో ప్రారంబమై తరువాత సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో బోనాల పండుగాను నిర్వహిస్తారుఆ తరువాత చివరగా లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో ఇతర చోట్ల నిర్వహిస్తారు ఆషాఢమాసంలో ఈ బోనాల పండుగ తెలంగాణ ప్రాంతాలలో ఆనందంగా జరుపుకుంటారు బంధువులు,మిత్రులతో ఆషాడ మాసం రోజులు ఆనందంగా గడుపుతారు

# పి4 విధానం ద్వారా నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేదాం..



**- జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**

బాపట్ల (నిజం చెపుతా ం) నందిరాజు తోట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 పద్ధతిలో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయవచ్చు అనే విధానాన్ని ఆయన రూపొందించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. నందిరాజు తోట మరియు హైదరపేట గ్రామాలలో గతంలో 83 మందిని బంగారు కుటుంబాలుగా చేర్చడం జరిగిందని వారిలో సర్వే అనంతరము 16 కుటుంబాలను బంగారు కుటుంబాలను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కొత్తగా 39 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనది అన్నారు. ఇప్పటివరకు రెండు గ్రామాలలో 106 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనదని వారిలో 12 కుటుంబాలు షెడ్యూలు తెగలకు(ఎస్.టి) చెందిన వారిని, 57 కుటుంబాలు షెడ్యూల్ కులాలకు( ఎస్ సి ) చెందిన వారని, 36 కుటుంబాలు వెనుకబడిన తరగతులు( బిసి ) చెందిన వారిని, ఒక కుటుంబం ఇతరులకు( ఓసి ) చెందిన వారని ఆయన తెలిపారు.నందిరాజుతోట గ్రామంలో సుమారు 1050 కుటుంబాలు ఉన్నాయని, ఇక్కడ 3 వేలు పైచిలుకు జనాభా నివసిస్తున్నారని ఆయన అన్నారు. ఆదాయ విషయంలో తక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు లెక్కల ప్రకారం 150 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. ఇదే గ్రామంలో కొంత ఉన్నత స్థితిలో ఉన్న వారిలో 16 మంది మార్గదర్శకులుగా ముందుకు వచ్చారని తెలిపారు. ఈ మార్గదర్శకులు ఒక్కొక్కరికి రమారమి 10 కుటుంబాల చొప్పున దత్తత తీసుకొని వారికి సహాయం చేయడానికి ఆలోచన చేయాలన్నారు. బంగారు కుటుంబాలకు ఎన్నికైన కుటుంబాల యొక్క స్థితిగతులను, వారి అవసరాలను, ఆదాయాలను గురించి ప్రతి ఒక్కరిని ఆయన అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మార్గదర్శకులుగా ముందుకు వచ్చిన 16 మంది యొక్క స్థితిగతులు, వారు బంగారు కుటుంబాలకు చేసే సహాయం గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయి కమిటీ,మండల స్థాయి కమిటీ లో ఎక్కడా కూడా తప్పులు జరగకుండా బంగారు కుటుంబాలను నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలకు సహాయం చేసే విధానంలో మార్గదర్శకులను బలవంతం చేసే పద్ధతి ఈ కార్యక్రమంలో లేదని ఆయన తెలిపారు. మార్గదర్శకులు డబ్బే కాకుండా మంచి సలహాలు, సూచనలు ఇచ్చి కూడా ఆ బంగారు కుటుంబాలను ప్రోత్సహించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారి జీవితంలో మాట సహాయం ఎంతవరకు ఉపయోగపడిందో వాటిని ఉదాహరణ కింద మార్గదర్శకులకు, బంగారు కుటుంబాలకు వివరించారు. మానవ జీవితంలో ఇతర వ్యక్తుల సహాయం అవసరం ఉంటుందని అన్నారు. మార్గదర్శకులకు బంగారు కుటుంబాలను ఏ విధంగా సహాయం చేయాలో ఆయన తెలిపారు. చేయూత అందించడమే మార్గదర్శకుల యొక్క పని అని, డబ్బు అందించడం అనేది చిట్ట చివరి విషయమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి గారు తలపెట్టిన ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని పూర్తిగా నమ్ముతున్నానని ఆయన అన్నారు. మార్గదర్శకులు వారికి కేటాయించిన బంగారు కుటుంబాలతో ఒక గ్రూపు ఏర్పాటు చేసుకొని వారి యొక్క అవసరాలను తెలుసుకొని వాటిని తీర్చాలని ఆయన అన్నారు. నీడ్ బేస్డ్ సర్వే సోమవారం నుండి మొదలు పెట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సచివాలయ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది బంగారు కుటుంబాలకు ఎన్నికైన కుటుంబాలకు వెళ్లి వారి యొక్క అవసరాలను తెలుసుకొని వారి అవసరాలను యాప్ లో నిక్షిప్తం చేయాలని ఆయన తెలిపారు. బంగారు కుటుంబాలలో సర్వే మేరకు మార్పులు, చేర్పులు చేయవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, సిపిఓ షోలేమ్ రాజు, బీసీ సంక్షేమ అధికారి శివలీల, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మరో కీలక ఘనత

భారత్ మరో కీలక ఘనతభారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి, భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ () మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ–నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్ ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ-క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్-ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది. 'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు

# సామాజిక సేవకు ప్రతీకగా యంగ్ మైండ్ వసంతోత్సవం




కాకినాడ, జూలై 20 (నిజం ప్రతినిధి): కాకినాడ వెంకట రత్నపురం,సామాజిక సేవను ఆదర్శంగా తీసుకుని యువతలో సేవా స్ఫూర్తిని సృజించడమే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేసిన యంగ్ మైండ్ స్వచ్ఛంద సంస్థ తన తొలి వార్షికోత్సవ వేడుకలువసంతోత్సవం 2025 ను ఆదివారం స్థానిక వెంకటరత్నపురం గ్రామంలోని దంటు కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించింది. ఈ వేడుకలకు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ శ్రీ నాయుడు ముఖ్య అతిథులుగా హాజరై సందేశాత్మకంగా మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన వారు యంగ్ మైండ్ సంస్థ వ్యవస్థాపకుడు వాకాడ వెంకటరమణ (సాదారణంగా చిన్నా మాస్టారు అనే పేరుతో ప్రసిద్ధి పొందిన) వారి సేవా గాథను కొనియాడారు. విశేషంగా చెప్పుకోవాల్సిన విషయం ఏంటంటే, వాకాడ వెంకటరమణ ఒక సాధారణ ఉపాధ్యాయునిగా తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, సామాజిక సేవలో అపూర్వమైన ఆదర్శాన్ని నెలకొల్పారన్నారు. నిరాహార దినోత్సవాలు, రక్తదాన శిబిరాలు, విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ, కడుపునిండా భోజనం కానివారికి ఆహార ప్యాకెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు వంటి అనేక రంగాల్లో విస్తృత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతను చైతన్యవంతం చేస్తున్నారుఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు ఘన సత్కారాలు జరిగాయి. వారికి ప్రత్యేకంగా రూపొందించిన జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ అవార్డు స్వీకార సమయంలో గణనీయంగా భావోద్వేగపూరితమైన దృశ్యాలు కనిపించాయి.ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం. రవి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, కాకినాడ అర్బన్, రూరల్ మరియు కరప మండల విద్యాశాఖ అధికారులు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని యంగ్ మైండ్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యంగ్ మైండ్ ఆశయ పరంగా...యంగ్ మైండ్ స్వచ్ఛంద సంస్థ బహుళ విభాగాల్లో సేవా కార్యక్రమాలను అమలు చేస్తూ, సేవే పరమోద్యేయం అనే నినాదాన్ని ముందుంచుకుని కొనసాగుతోంది. విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మహిళా శక్తీకరణ, యువతాభివృద్ధి రంగాల్లో స్పష్టమైన లక్ష్యాలతో పని చేస్తోంది.శుభాకాంక్షలు, అభినందనలు,ఈ సందర్భంగా యంగ్ మైండ్ సంస్థకు తొలి వార్షికోత్సవ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ప్రజాసేవ కార్యక్రమాలు చేపట్టి సామాజిక సేవలో ప్రాముఖ్యమైన మైలురాయిగా నిలవాలని పలువురు వక్తలు అభిలాసించారు.సేవా పథంలో అచంచలంగా ముందుకు సాగుతున్న ఈ యంగ్ మైండ్ సంస్థ, రాబోయే రోజుల్లో సమాజం ఎదుగుదలకి పునాది కావాలని నగరానికి చెందిన ప్రముఖులు ఆశించారు.

# ఈమా లైమ్ లైట్ అవార్డులు వేడుకలు ఘనంగా జరిగాయి

**- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**- కాకినాలో కన్నుల పండువగా నిర్వహించిన కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుక, ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్.**

**- ఈమా లైమ్ లైట్ అవార్డుల వేడుకలో భాగంగా ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా అవార్డులు ప్రధానం.**







కాకినాడ, జూలై 20 (నిజం ప్రతినిధి):ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో త్వరలోనే రాష్ట్రంలో ఈవెంట్ మేనేజ్మెంట్ సరికొత్త కార్య కార్యరూపంలోకి వస్తుందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం కాకినాడ విద్యుత్ నగర్ లోని ఏ కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో, ఈమా లైమ్ లైట్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ప్రతిభావంతులైన యాంకర్లు, సింగర్లు, డాన్సర్స్, సౌండ్, లైటింగ్, ఎల్ఈడి టెక్నీషియన్లు తదితర నటులు, కళాకారులకు మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా తన చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. ఈవెంట్ పరిశ్రమలో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి, సత్కరించడానికి ఉద్దేశించిన ఈమా లైమ్ లైట్ అవార్డులను అందించడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.ఈ సందర్భంగా ఈవెంట్ పరిశ్రమ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించడం, ప్రశంసించడం గొప్ప విషయమని కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ ను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో భాగంగా ప్రకృతి సౌందర్యంతో పాటు ఎక్కువ సంఖ్యలో హెూటల్స్, రిసార్ట్స్, గదులు, ఈవెంట్ మేనేజ్మెంట్ ల ఏర్పాటు అవసరాన్ని వివరించారు. పిపిపి విధానంలో చేపడుతున్న పర్యాటక అభివృద్ధిలో భాగంగా సరికొత్త ఆలోచనలతో, సృజనాత్మకతతో కూడిన కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా అసోసియేషన్లకు సూచించారు. ఈవెంట్ మేనేజ్మెంట్ ద్వారా మరింత మంది పర్యాటకులను ఆకర్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో ఒక ఈవెంట్ మేనేజ్ మెంట్ సమావేశం నిర్వహించి తద్వారా పలు ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ల సలహాలు, సూచనలు స్వీకరించి ముందుకు వెళ్తామన్నారు. ప్రజల్లో పెరుగుతున్న పర్యాటక ఆసక్తిని, ఇంట్లో జరిగే శుభకార్యాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు చేస్తున్న ఈవెంట్లను, ఈవెంట్ మేనేజ్ మెంట్ కు పెరిగిన ఆదరణ, ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యులను చేసేందుకు కృషి చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మారుతున్నప్రపంచంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ కి ప్రాముఖ్యత సంతరించుకుందని మంత్రి దుర్గేష్ వివరించారు. గతంలో ఎవరికి వాళ్లే కార్యక్రమాలు చేసుకునే పరిస్థితి నుండి నేడు ఇంట్లో జరిగే కార్యక్రమాలు మొదలుకొని సినిమా ఫంక్షన్ల వరకు ఈవెంట్ మేనేజ్ మెంట్ ల పైనే ఆధారపడ్డ పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ లో మంచి ఈవెంట్ లు చేయాలని అసోసియేషన్ కు, కార్యవర్గ సభ్యులకు శుభాశీస్సులు అందించారు. అదే విధంగా పూర్తి స్థాయిలో అవకాశాలు రాక, స్థానిక ప్రతిభను వినియోగించుకోకపోవడం వల్ల ఇతర ప్రాంతాల్లో ఉండే ఈవెంట్ మేనేజర్ లపై ఆధారపడే పరిస్థితి ఉందని కొన్ని ఉదాహరణలు తెలిపారు. వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని స్థానికంగా ప్రతిభ గల మానవవనరులను ప్రోత్సాహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈవెంట్ ను నిర్వహించే సామర్థ్యం స్థానికంగా ఉన్న యువతలో మెండుగా ఉందన్నారు. దానిని వినియోగించుకోవాలని కోరారుముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో రాష్ట్రంలో టూరిజంకు ఆదరణ పెరుగుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు. భవిష్యత్ లో ఏ ఇజం ఉండదు కేవలం టూరిజం మాత్రమే ఉంటుదన్న సీఎం చంద్రబాబునాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. గతంలో పర్యాటక రంగానికి ఇంత ప్రాధాన్యత లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.అటు శ్రీకాకుళం నుండి ఇటు అనంతపురం వరకు ఉన్న పర్యాటక ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామన్నారు. అందులో భాగంగానే ఈ మధ్య కాలంలోనే విశాఖపట్నం, విజయవాడలలో టూరిజం కాన్ క్లేవ్ లు నిర్వహించామన్నారు. త్వరలోనే తిరుపతిలో ఇన్వెస్టర్ కాన్ క్లేవ్ నిర్వహిస్తామన్నారు. పీపీపీ విధానంలో పర్యాటక అభివృద్ధి చేపట్టేందుకు ప్రైవేట్ ఇన్వెస్టర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. టూరిజం ప్యాకేజీల ఏర్పాటు, పర్యాటకుల కోసం యాక్టివిటీస్ తీసుకొస్తున్నామన్నారు. రాష్ట్రంలో టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్ తదితర విభిన్న టూరిజం ప్రక్రియలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఈవెంట్ మేనేజ్ మెంట్ ల అవసరం ఉంటుందన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు, పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేందుకు తాము చర్యలు చేపట్టామని అందులో భాగంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లను వినియోగించుకుంటామన్నారు. రాబోయే రోజుల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుంటుందన్న అంశంపై ఈవెంట్ మేనేజ్ మెంట్ లు దృష్టిపెట్టాలన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి కాకినాడ,రాజమహేంద్రవరం, అమలాపురంల నుండి ఈవెంట్ మేనేజర్స్, ఈవెంట్ లలో పాల్గొనే కళాకారులకు సరైన అవకాశాలు కల్పించేందుకు సహకరిస్తానని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. ఈవెంట్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ లను ప్రోత్సహించి ముందుకు తీసుకెళ్లే బాధ్యత తీసుకొని ఎలాంటి అవకాశాలు ఇవ్వాలనే అంశంపై ప్రభుత్వపరంగా దృష్టిసారిస్తామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ఈవెంట్ మేనేజ్ మెంట్ లో అద్భుతమైన ప్రతిభకలిగిన వ్యక్తి, జనసేన క్రియాశీల కార్యకర్త చింతపల్లి బన్ని అని ఆయన్ను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. కార్యక్రమంలో సినిమా రంగానికి సంబంధించిన నటీనటులు, కళాకారులు, కాకినాడ ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ నిర్వాహకులు,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీ నుండి పీజీ వరకు విద్యా రంగ సమస్యల పరిష్కారానికి ఛలో విజయవాడ

**- జూలై 25న పీడీఎస్‌యూ పిలుపు ను జయప్రదం చేయండి.**




కాకినాడ, జూలై 20 (నిజం ప్రతినిధి):రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను నిరసిస్తూ, విద్యా రంగాన్ని కాపాడేందుకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం %-% పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో జూలై 25న విజయవాడకు ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధూ , కాకినాడ ఎస్.టీ కాలేజీ హాస్టల్స్ లో జరిగిన పోస్టర్స్ ఆవిష్కరణ లో తెలియజేశారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో విద్యా రంగం కుదేలవుతోంది. నాడు నేడు ప్రభుత్వాలు కార్పొరేట్, ప్రైవేట్ విద్యా రంగానికి ఊడిగం చేస్తుందని. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం, తల్లికి వందనం రాక, ఎస్.సి, ఎస్. టీ బి.సి సంక్షేమ హాస్టల్లో మెస్, స్మోటిక్ చార్జీలు పెంచక, కనీస మౌలిక సదుపాయాలు లేక,ప్రభుత్వ విద్యా సంస్థల్లో అధ్యాపక పోస్టుల భర్తీ లేకపోవడం వల్ల, విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయక లక్షలాది పేద విద్యార్థులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో పీడీఎస్‌యూ ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి: రూ.6400 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి. అన్నీ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలిప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. విద్యను వ్యాపారంగా మార్చే కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, హాస్టళ్లు, డైట్ భత్యాలు వెంటనే అందించాలి.ఈ డిమాండ్లను ఆందోళనాత్మకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు జూలై 25న విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు పాల్గొనే విధంగా పీడీఎస్‌యూ పిలుపునిస్తోంది. ప్రతి విద్యార్థి, యువతీ, యువకులు ఈ పోరాటంలో భాగస్వాములవ్వాలని పీడీఎస్‌యూ కోరుతోంది. ఈ కార్యక్రమంలో కాకినాడ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సాయి కిరణ్, ఎం. మూర్తి, పీ.డీ.ఎస్.యూ కాకినాడ టౌన్ నాయకులు కె. మహేష్, పి. ఉదయ్, ఎం. చిన్నా, బి. జయరాం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.